# కర్నూలు । నంద్యాల
# వార్త
6 జూలై 2025 ఆదివారం పేజీలు 4


## గూడెం కొట్టాల వాసులకు పట్టాలు ఇస్తాం..

**: రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ..**

**కర్నూల్ హాస్పిటల్ జూలై 5 ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలోని అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న గూడెం కొట్టాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ సందర్శించారు. గూడెం కొట్టాల ప్రజలతో మాట్లాడి పట్టాలు ఇచ్చే విషయంపై చర్చించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో ఇక్కడ పర్యటించిన సమయంలో గూడెం కొట్టాల ప్రజలకు నివాసం ఉంటున్న చోటే పట్టాలు కావాలని అడిగారన్నారు. వెంటనే స్పందించిన నారా లోకేష్ తమ ప్రభుత్వం ఏర్పడ్డాక వీరికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో వీరికి పట్టాలు ఇచ్చే విషయంపై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించినట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. మొత్తం 155 మందికి త్వరలోనే పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వీరు కోరుకుంటున్న పట్టాలను తమ ప్రభుత్వం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐదేళ్లలో ఇల్లులేని వారు ఉండకూడదనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## తుంగభద్ర నదికి భారీగా వరదనీరు..!

- 20 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల
- నదిలో 80 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం
- నద తీరాన్ని పరిశీలించిన అధికారులు
- భక్తులకు హెచ్చరికలు జారీ చేసిన శ్రీమఠం అధికారులు

**మంత్రాలయం, జూలై05, ప్రభాతవార్త;**
కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యాం పూర్తిగా నిండింది. ఇందులో భాగంగా డ్యాం అధికారులు వరదనీటిని దిగువకు వదిలారు. సుమారు 20 గేట్లు ఎత్తి 60 నుంచి 80 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. తద్వారా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నది ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ఇప్పటికే కౌతాళం, కోసిగి, మంత్రాలయం మండలాల రెవెన్యూ అధికారులు నదీ తీర గ్రామాల రైతులు, ప్రజలు అప్రమత్తం చేశారు. నదీ తీర పొలాల్లోని మోటార్‌లను ఎత్తి పెట్టుకోవాలని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా పశువుల కాపరులను నదీ తీరం వద్దకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశరు. మంత్రాలయం పుణ్యక్షేత్రం సమీపంలో ఉన్న నదీ తీరంలో శ్రీమంత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పుణ్య స్నానాలకు నదిలోకి వెళ్లరాదంటూ భక్తులను అప్రమత్తం చేశారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి తుంగభద్ర నదీ ప్రవాహాన్ని పరిశీలించారు. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని వీఆర్వో భీమన్నగౌడ్‌ను ఆదేశించారు.



## నేడు నాటిన ప్రతి మొక్కను.. సంరక్షించాల్సిన బాధ్యత ప్రజలదే..!

**- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో హరిత బనగాపల్లె ర్యాలీ**

**నంద్యాల, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధిః**
బనగానపల్లెను పచ్చదనంతో నింపాలనే మహోన్నత ఆలోచనతో ఈమొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఈకార్య క్రమానికి ప్రజలంతా సహకరించాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. హరిత బనగాన పల్లె లక్ష్యంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మంత్రి క్యాంపు కార్యాలయం నుండి స్థానిక పెట్రోల్ బంకు సర్కిల్ వరకు విద్యార్థులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి -ఇందిరమ్మ దంపతులు భారీ ర్యాలీగా రావడం జరిగింది. ర్యాలీ అనంతరం పెట్రోల్ బంకు సర్కిల్ వద్ద నిర్వహించిన హరిత బనగానపల్లె బహిరంగ సభలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తో పాటు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి-ఇందిరమ్మ దంపతులు పాల్గొన్నారు. హరిత బనగానపల్లె బహిరంగ సభ అనంతరం పెట్రోల్ బంకు సర్కిల్ నుండి బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించిన ర్యాలీలో బనగానపల్లె ప్రజలు, కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కలెక్టర్ రాజకుమారి గణియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్‌తో కలిసి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మొక్కలు నాటడం జరిగింది. అదేవిధంగా బనగానపల్లెలోని రోడ్డు డివైడర్లలలో విద్యార్థులు, యువతతో కలిసి బీసీ ఇందిరమ్మ మొక్కలు నాటడం జరిగింది.

ఈకార్యక్రమంలో భాగంగా మొత్తం 30 లక్షల విలువైన మొక్కలు, కుండీలు కొనుగోలు చేసి దాదాపు 5 వేల మొక్కలు నాటడం ద్వారా హరిత బనగానపల్లె సంకల్పానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

మంత్రికి పుట్టినరోజు అభినందనలు వెల్లువః మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని పెద్ద ఎత్తున బనగానపల్లె నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, డాక్టర్‌లు నియోజకవర్గ ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాటా ్లడుతూ బనగానపల్లెను పచ్చదనంతో నింపాలన్న ఆలోచనతో మొక్కలు నాటే మహత్తర కార్య క్రమానికి శ్రీకారం చుట్టామని ఈకార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని పిలుపునిచ్చారు. గతంలో పచ్చగా ఉండే బనగానపల్లె నేడు ఎక్కడ చూసిన సిమెంటు రోడ్లు, భారీ నిర్మాణాలతో కాంక్రిట్ జంగిల్‌గా మారిపోయిందన్నారు. నేడు హరిత బనగానపల్లెగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో నా సతీమణి బీసీ ఇందిరమ్మ తన సొంత నిధులు రూ.30 లక్షలతో మొక్కల కుండీలు కొనుగోలు చేసి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు తన అభిరుచికి అనుగుణంగా మంచి, అరుదైన మొక్కల కోసం ప్రత్యేక తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీల నుండి ఈమొక్కలు తీసుకురావడం జరిగిందన్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో మొక్కలు నాటే కార్య క్రమానికి ప్రజలు,



విద్యార్థులు యువత భారీ ఎత్తున తరలిరావడం సంతోషం కలిగించిందన్నారు. బనగానపల్లె పట్టణంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఇందిరమ్మ దంపతులు ఆధ్వర్యంలో చాల మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందనలు తెలిపారు. బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారికి బనగానపల్లెను చూస్తే ఒక ఆశ్రమం తరహాలో పచ్చదనం కనిపించాలనే లక్ష్యంతో తామంతా కృషిచేసు ్తన్నామన్నారు. ప్లాస్టిక్ రహిత బనగానపల్లె కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో నాడు భవిష్యత్తులో బనగానపల్లెను పచ్చదనంతో తీర్చిదిద్దామని మాటిచ్చామని నేడు దానికి అనుగుణంగా బనగానపల్లె మొత్తం మొక్కలు నాటుతున్నామన్నారు.





## ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్ తొలగింపు

- త్వరలో కొత్త ఇంచార్జి ముఖ్యమంత్రి నియమిస్తారు
- జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి, ఆలూరు పార్టీ పరిశీలకుడు పూలనాగరాజు



**ఆలూరు రూరల్, జూలై 5, ప్రభాతవార్త**
ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌ను తొలగిస్తున్నట్లు జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి, ఆలూరు పార్టీ పరిశీలకులు పూలనాగరాజు తెలిపారు. శనివారం ఆలూరు ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఆస్పరిలో జరిగిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా జరిగిన కార్యకర్తలసమావేశానికి జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి, అనంతపురం మాజీ జిల్లాపరిషత్ చైర్మన్, ఆలూరు పార్టీ పరిశీలకులు పూలనాగరాజులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. సభ జరుగుతుండగా వీరభద్రగౌడ్ వర్గీయులు తమ ఇంచార్జి వీరభద్రగౌడ్ లేకుండ సమావేశం ఎలా నిర్వహిస్తారంటూ మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిని అడ్డుకున్నారు. దీంతో కార్యకర్తలను తిక్కారెడ్డి నచ్చజెప్పేందుకు ప్రయత్నించినప్పటికి వీరభద్రగౌడ్ వర్గీయులు మరింత రెచ్చిపోయారు. జరిగిన రాద్ధాంతంపై జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి విషయాన్ని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవడంతో పాటు పార్టీ నియమావళిని అతిక్రమించడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసి ఇంచార్జి పదవి నుంచి వీరభద్రగౌడ్‌ను తొలగించాలని వారు జారీ చేసిన ఆదేశాలమేరకు వీరభద్రగౌడ్‌ను తొలగిస్తూ ప్రకటించారు.

## సంక్షేమం..అభివృద్ధికే.. తొలిఅడుగు

- అభివృద్ధే మా నినాదం..సంక్షేమమే మా విధానం..
- కూటమి ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి..
- కోల్మాన్‌పేట గ్రామ తొలిఅడుగులో పాల్గొన్న మంత్రి టీజీ.భరత్..



**కోసిగి, జూలై 5, ప్రభాతవార్త**
రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత కల్పిస్తోందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్ అన్నారు.. శనివారం సాయంత్రం కోసిగి మండల పరిధిలోని కోల్మాన్‌పేట గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి మంత్రి టీజీ.భరత్ ముఖ్య అతిథిగా విచ్చేసారు.. ముందుగా మంత్రి భరత్‌కు, కూటమి నాయకులకు గ్రామస్తులు అడుగడుగున పూల వర్షం కురిపించారు..అంతకు ముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు మంత్రి భరత్‌కు ఘన స్వాగతం పలికి సత్కరించారు..అనంతరం మంత్రి భరత్ ఇంటింటికివెళ్లి కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు.. యువత, మహిళలు, రైతులసంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.. మహిళలకు దీపం పథకంతో పాటు తల్లికి వందనం అమలు చేస్తున్నామని ఇక ఆగస్టు 15నుంచి ఉచిత బస్సు పథకాన్ని అమల్లోకి తీసుకువస్తున్నామన్నారు.. ప్రజా సమస్యలతో పాటు నియోజకవర్గ సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టిసారించామని, పరిష్కారించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు..అతి త్వరలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి కూడా ఇస్తామన్నారు.. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు మూడు విడతలుగా రూ.20వేలు అందిస్తా మన్నారు..రాష్ట్రప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలు అండగా నిలవాలన్నారు.. అనంతరం గ్రామంలో కలయతిరిగికూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరించారు..ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరం రామకృష్ణరెడ్డి, గుడిసె కృష్ణమ్మ, నరవ రమాకాంతరెడ్డి, కోసిగి నాయకులు ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, జక్కనగేని వెంకటేశ్వర్లు, జ్ఞానేష్, చింతలగేని నర్సా రెడ్డి, అయ్యన్న, తాయన్న, తోవి రామకృష్ణ, వక్రాణి వెంకటేశ్వర్లు, హోలగుంద కోసిగయ్య, తదితరులు పాల్గొన్నారు..



## చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు

- ఆర్థిక కష్టాలు ఉన్నా అన్ని హామిలు నేరవేరుస్తున్నాం
- సంవత్సర పాలన పట్ల ప్రజల హార్షం
- గోరుకల్లు రిజర్వాయర్ నుండి సాగునీరుకు ప్రతిపాదనలు
- డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి

**బేతంచెర్ల, జూలై 5, ప్రభాతవార్తః**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని ఆర్థిక సమస్యలు ఎన్ని ఉన్నా అన్ని హామిలను నేరవేరుస్తున్నామని త్వరలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తావమినన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం అనంతరం సిమెంట్ నగర్‌లో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని బడికి వెళ్లె విద్యార్థులందరికి చెప్పిన విధంగా తల్లికి వందనం నగదును వేయడం జరిగిందన్నారు. ఇంట్లో గతంలో ఒకరికి నగదు వేస్తే కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది విద్యార్థులకు నగదును వేయడం జరిగిందన్నారు. దీంతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో సంవత్సరం పాలన పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రతి వర్గం పాలన పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో ఎంతో కృషిచేసి నేడు సాఫ్ట్‌వేర్ హాబ్‌గా మార్చారన్నారు. త్వరలో అమరావతిలోని క్వాంటం ప్రాజెక్టుకు రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ రంగాన్ని తీర్చిదిద్ది గత ప్రభుత్వంలో అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టెందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. అలాగే



నియోజకవర్గంలో సాగునీరు అందిచేందుకు గోరుకల్లు రిజర్వాయర్ నుండి నీటి సరఫరా చేసేలాగు ప్రతిపాదనలు సిద్ధం చేసు ్తన్నామన్నారు. సిమెంట్‌నగర్‌లోని పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీని తాను ఇచ్చిన హామి మేరకు పునఃప్రారంభించడం జరిగిందన్నారు. ఇంతటితో ఆగకుండా ఫ్యాక్టరీ ఉత్పత్తిని పెంచేవిధంగా కృషిచేస్తామన్నారు. సాగునీరు. తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఇప్పటికే జలజీవన్ మిషన్ కింద పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే అమృత్2.ఓ ద్వారా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇంటింటికి కొళాయి పథకంలో టెండర్లు పూర్తియిన వెంటనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. ప్రతిఒక్కరి సంక్షేమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పునర్విభవన జరిగితే డోన్ నియోజకవర్గంలోనే బేతంచెర్ల మండలం ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారన్న దానికి ఆయన సమాధానం ఇస్తు ఖచ్చితంగా డోన్‌లో అంతర్భాగంగా ఉంటుందని అయితే పాలసీ పరమైన విషయం కనుక మరోసారి చర్చిస్తామన్నారు. అలాగే బేతంచెర్ల నాపరాయి రంగురాళ్ళను ప్రభుత్వ భవనాల్లో వినియోగించుకునేలా జీవో తీసుకువచ్చేందుకు ప్రయత్నించాలని కోరగా పారిశ్రామిక వేత్తలతో గనుల యజమానులతో కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అందులో ఉన్న సాధకబాదకాలను తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేసు ్తందన్నారు. ఆయనతో పాటు టిడిపి యల్ల నాగయ్య, రాఘవరెడ్డి, బిజెపి నాయకుడు నాగమోహన్‌రెడ్డి ఉన్నారు.

## జూలై 10న రాష్ట్ర వ్యాప్తంగా మెగా పీటీఎం 2.0 కార్యక్రమం

**: జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్**

**కర్నూలు,జూలై 5 ప్రభాతవార్త ప్రతినిధిః**
ఈ నెల 10 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మెగా పీటీఎం 2.0 కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఆ మేరకు జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.పేరెంట్‌టీచర్ మీటింగ్ (శిగీలీ) ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోందని కలెక్టర్ తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 10 వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా మండలాల్లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారులు, ఎంఈఓలు ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు..విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి, కార్యక్రమానికి మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను,పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు..సంబంధిత పాఠశాల, కళాశాలల్లో ప్రతిభ సాధించిన వారు ఎవరైనా ఉంటే వారు, షైనింగ్ స్టార్ అవార్డులు తీసుకున్న వారు అలాంటి వారందరిని ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు.. అదే విధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థి కి సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను అందించాలన్నారు. సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, కార్యాచరణ ప్రణాళికల గురించి చర్చించాలన్నారు...విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్ట్ జారీ చేసేందుకు రిజిస్ట్రేషన్ చేయించి, వారితో తల్లి పేరు మీద మొక్కలు



నాటించాలని కలెక్టర్ ఆదేశించారు.. తరగతి గదులు, పాఠశాల ప్రాంగణాలు సుందరీకరించాలని సూచించారు..తల్లికి వందనం పేరుతో తల్లుల పాదాలకు విద్యార్థులు నమస్కారం చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ఆ రోజున శుభ దిన్ భోజనం పేరుతో మధ్యాహ్న భోజనం అందించాలన్నారు.. ఆయా కార్యక్రమాలు నిర్వహించేందుకు కమిటీలు ఏర్పాటు చేసుకుని మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం

**- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**

**ఆళ్లగడ్డ, జూలై 5, ప్రభాతవార్తః**
సిఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం లాంటిదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అన్నారు. శనివారం తమ కార్యాలయంలో బాధితులకు సిఎం సహాయక నిధి కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన లక్ష రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్‌ను చెక్కులను



బాధితులకు పంపిణి చేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, నారా చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశైలం గడ్డ.. బుడ్డా అడ్డా..!?

: ప్రజల ఆదారభిమానలతో రాజకీయం
: వర్గవిబేదాలు లేకపోయినా.. ప్రజా సేవ కోసమే రాజకీయ కుటుంబం
: ఎంత మంది వచ్చినా.. ఒంటరి నాయకత్వంతోనే రాజకీయం
: తప్పుడు ఆలోచనలు మానుకోని అభివృద్ధి.. సంక్షేమం కోసం పాటుపడదాం

**పేరు ప్రఖ్యాతలు పొంది ప్రజా అభిమానం చాటుకోని నేటికి ప్రజా సేవ కోసమే రాజకీయాలు చేస్తున్న కుటుంబాలు రాయలసీమలో ఎన్నో ఉన్నాయి. ప్రజలో ఎప్పటికి చరగని రాజకీయ ముద్రవేసుకోని ఎంత మంది ఏకమైనా.. ఒంటరిగానే నిలిచి రాజకీయంలో నేను ఉన్నానంటూ.. ప్రజలకు భరోసా కల్పించి ఓపిక, సహనం, మౌనం ఉంటూ తనదైన శైలిలో రాజకీయాలు చేస్తున్నప్పటికీ .. కొందరు రెచ్చెకొట్టే రాజకీయాలను చేస్తూ తప్పడు ఆలోచనలతో రాజకీయాలు కొనసాగిస్తున్న వారికి ఇది వరకే కొందరికి తనలో ఉన్న నిజమైన రాజకీయం చూపించారు. కొందరిలో ఎలాంటి మార్పూ రావడం లేదు. ప్రతి సారి పౌరుషం ఉన్న రాజకీయాలు చేయాలని రెచ్చెగొట్టే వాఖ్యలు చేయడం జరుగుతుంది. పార్టీలో ఎలాంటి వర్గ విబేదాలు లేకపోయినా.. పార్టీ అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతూ నిరంతరం ప్రజా శ్రేయోస్సు కోసం సేవ చేసే కుటుంబం బుడ్డా కుటుంబం అని చెప్పవచ్చు.**

2లో

**ఆత్మకూరు,జూలై05,ప్రభాతవార్త:**
కొందరు చెడు ఆలోచనలతో రాజకీయాలు చేయడం సరైంది కాదని ఇది వరకే హెచ్చరికలు జారీ చేసుకుంటూ వస్తున్నారు. ఈ నేద్యంలో కొందరు కావాల్సి శ్రీశైలం గడ్డపై ఆశలు పెట్టుకున్న ప్రజా ప్రతినిధులకు ఘాట్‌గానే సమాదానం చెప్పారు. అయిన వారిలో ఎలాంటి మార్పూ రాలేదు. కేవలం సార్వర్ధ రాజకీయాల కోసం ఒంటరిగా....

# మీ రాజకీయానికో దండం..!

**టిడిపి పార్టీకి రాజీనామా చేసిన మరో ఇద్దరు షాడో పెత్తనమే రాజీనామాలకు కారణమా..? అసంతృప్తిగా సీనియర్లు..!**
**రాజీనామాకు మరో కొంతమంది సీనియర్లు..! ప్రశ్నిస్తే.. బెదిరింపులు, అక్రమ కేసులా..?**



**ఎమ్మిగనూరు జులై 05, ప్రభాతవార్త :** ఆ నియోజకవర్గంలో సీనియర్ నాయకుల్లో అసహనం టన్నులు టన్నులుగా పేరుకు పోతోందా..? తమకు ప్రాధాన్యం దక్కక పోవడం ఒక ఎత్తయితే...... వైసిపి నుంచి వచ్చిన వారే తెగ పెత్తనాలు చేస్తున్నారంటూ రగిలిపోతున్నారా..? ఇన్నాళ్ళు సిన్సియర్గా ఉన్న సీనియర్స్.. ఇప్పుడు పార్టీ లక్ష్మణ రేఖ దాటుతున్నారా..? ఎవరా సీనియర్స్..? వాళ్ళ మనోభావాలు ఎక్కడెక్కడ దెబ్బతింటున్నాయి.? తెలుగుదేశం పార్టీకి కంచుకోట ఎమ్మిగనూరు నియోజకవర్గం . కేడర్ నుంచి లీడర్స్ వరకు అందరిదీ అధినాయకత్వం మీద వీరవిధేయతే తప్ప వ్యతిరేకత అన్న మాటే వినిపించ లేదు. ఈ ప్రాంత నాయకత్వం పార్టీ క్రమశిక్షణ దాటి వ్యవహరించిన సందర్భాలు చాలా అరుదు. అలాంటి చోట ఇప్పుడు కొత్త ట్రెండ్ మొదలైందట. నేతల ధోరణి మారుతోంది. ధిక్కార స్వరాలు వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా పార్టీ సీనియర్లే రివర్స్ కావడం చర్చనీయాంశంగా మారుతోంది. ఇందుకు ప్రధాన కారణం షాడో ఎమ్మెల్యే పెత్తనమే.. నేడు టిడిపి నేతలు రాజీనామాలకు కారణమనే చర్చ జోరుగా సాగుతోంది. దీంతో ఆయన పనితీరుతో విసుగు చెందిన పార్టీ సీనియర్ నాయకులు మీ రాజకీయానికో దండం..అంటున్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం పబ్బం గడుపుకోవడానికి మాయ మాటలు చెప్పే వారి మాటలను నమ్మి పార్టీకి చెడ్డపేరు తీసుకువస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అలాంటి వ్యక్తులను ప్రజా ప్రతినిధి పార్టీకి దూరంగా ఉంచితే మంచిదంటున్నారు నియోజకవర్గ ప్రజలు. టిడిపి పార్టీకి రాజీనామా చేసిన మరో ఇద్దరుఎన్నికలు సందడి ప్రారంభమైన దగ్గర్నుంచి అధికార టిడిపిలో అలజడి కొనసాగుతూనే ఉంది. ప్రతి రోజు ఏదో ఓ నాయకుడు రాజీనామా చేయడం లేదా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం సర్వ సాధారణంగా మారిపోయింది. సాక్షాత్తు సీనియర్ నాయకులే రాజీనామాలు చేస్తున్నారు. నేడు మరికొందరు నేతలు అధికార టిడిపికి రాజీనామా చేసి, మరో పార్టీ కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు. గత కొద్దిరోజుల క్రితం ఓ సీనియర్ నాయకుడు టిడిపి పార్టీ కి రాజీనామా చేసి బిజేపి కండువా కప్పుకున్న విషయం అందరికీ తెలిసిందే. అలా సిద్ధమైన వారిలో 29వ, 4వ వార్డు మాజీ కౌన్సిలర్లు మధుబాబు, లక్ష్మీదేవి, అలాగే మాజీ పట్టణ కార్యదర్శి చేనేత మల్లికార్జున రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి, ఆయన అనుచరుడు చంద్రశేఖర్ విధానాలు నచ్చక ఈ నిర్ణయం తీసుకున్నట్లు మధుబాబు, మల్లికార్జున తెలిపారు. అవినీతి పరులను అందలం ఎక్కిస్తుంటే పార్టీలో మనుగడ సాధించలేక టిడిపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తాను గత ఎన్నికల్లో వైసిపి నాయకులతో డబ్బుకు అమ్ముడు పోయానని టిడిపి నేతలు ఆరోపించడంపై వారు మండిపడ్డారు. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి షాడో ఎమ్మెల్యే నాపై ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. అసంతృప్తిగా సీనియర్లు..! కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాయకుల్లో ఆశలు మోసులెత్తాయి. ఇక పదవుల జాతరేననుకుంటూ చాలా మంది మురిసిపోయారట. కానీ.. టైం గడిచేకొద్దీ.. తత్వం బోధపడుతూ.. ఆ ఏముందిలే అనే స్థాయికి వస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి పార్టీ వర్గాలు. తమ కోటాలో పదవులు దక్కడం సంగతి అలా ఉంచితే.. వచ్చిన వాటిని ఇస్తున్న తీరు చూసి కూడా కొందరు అసంతృప్తిగా ఉన్నట్టు సమాచారం. అందుకే ఈ మధ్య కాలంలో చాలా మంది నోరు మెదపడం లేదని చెప్పుకుంటున్నారు. మాకో ఛాన్స్ అంటూ ఇన్నాళ్ళు అప్నా చుట్టూ చక్కర్లు కొట్టిన వాళ్ళు కూడా సైలెంట్ గా ఉండిపోయినట్లు సమాచారం. మార్పు వచ్చేనా..? టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ఆదివారం మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. అందులో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గం ఇన్చార్జిలు, నామినేటెడ్ పదవులు పొందిన నాయకుల్లో కొందరి పని తీరు బాగా లేదు.. వారు మారాలి.. లేకపోతే మార్చేస్తాం.. అని హెచ్చరించారు. కొందరు ఎమ్మెల్యేల స్థానంలో ఇతరులు పెత్తనం చెలాయిస్తూ షాడో ఎమ్మెల్యేలుగా మారారనే ఫిర్యాదులు అధిష్టానానికి వెళ్లాయని సమాచారం. ఎర్రమట్టి, మద్యం, భూ దందాలు, ఉద్యోగుల బదిలీల్లో నాటి వైసీపీ ఎమ్మెల్యేలకు ఏమాత్రం తీసుపోరని, ఇలాగే కొనసాగితే పార్టీకి తీవ్ర నష్టం తప్పదనే సంకేతాలు నిఘా వర్గాలు ప్రభుత్వానికి ఇచ్చినట్లు విశ్వాసనీయంగా తెలుస్తోంది. ఈ నివేదికలు ఆధారంగా పని తీరు బాగా లేకపోయినా, మారకపోయినా గుడ్ బై చెప్పేస్తానని అదినేత చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. మరి ఇప్పటికైనా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో మార్పు వచ్చేనా..? అనే చర్చ సాగుతోంది. ప్రశ్నిస్తే.. బెదిరింపులు, అక్రమ కేసులా..? అక్రమాలపై నేను తగ్గను రాసేది రాసేదే.. అంటూ ముందుకు వెళ్లే వారికి తప్పుడు కేసులను ఎదుర్కోవాల్సిందే.. అందుకు రాజకీయ నేతల పలుకుబడి కూడా తోడవడం.. కాస్తో కూస్తో అధి కారులు కూడా మద్దతు ఇవ్వడంతో ఇంకేముంది కేసుల భారాన్ని ఆ విలేకరి మోయాల్సి వస్తుంది. స్వేచ్ఛగా ఆడది అర్ధరాత్రి నడిరోడ్డుపై తిగినప్పుడే భారత దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని గాంధీజీ చెప్పారు.. కానీ ఆయనే నేడు ఉంటే.. స్వేచ్ఛగా పత్రికలు అక్రమాలపై కొరడా ఝుళిపించిన ప్పుడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లనే వారేమో.. ఏం చేస్తాం.. ప్రభుత్వాల సహకారం లేకపోయినా.. ధైర్యం గా ముందడుగు వేస్తున్న విలేకరులపై అక్రమార్కుల తప్పుడు కేసులు భయ పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయి. చూద్దాం.. అధికారులు అక్రమాలకు మద్దతు ఇస్తారో.. లేదా..? వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని అక్షర లకు అండగా నిలుస్తారో...?

## శ్రీశైలం గడ్డ.. బుడ్డా అడ్డా.. !?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఉన్న ప్రజాప్రతినిధిని అలుసుగా తీసుకోని ఆయనలో ఉన్న మంచితనం మరో రాజకీయంగా రెచ్చగొట్టే విదంగా చేస్తున్న కొందరు ప్రజాప్రతినిధులపై శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు ఆగ్రహంతో రగిలి పోతున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి బుడ్డా కుటుంబంలో తరతరాలుగా రాజకీయ చరిత్ర ఉన్న శ్రీశైలం నియోజకవర్గంలో బుడ్డా అంటేనే ఓ ప్రత్యేక బ్రాండ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. రాయలసీలో ఇలా బ్రాండ్ పేరుతో ఉన్న రాజకీయ నేతలు ఎంతో మంది ఉన్నప్పటికి అందులో బుడ్డా కుటుంబం ఒకరని చెప్పవచ్చు. ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన రాజకీయ వర్గా విబేదాలలో కావాల్సి కొందరు రెచ్చెగొట్టే విదంగా రాజకీయాలు చేయడంతోనే ఈ సమస్య జరిగింది. కార్యకర్తను ముట్టుకుంటే నల్లమల అడవులో ఆచూకి కోసం గాలింపులే... పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను అభిమానంతో ఆపద ఉందంటే వెంటనే నేను ఉన్నానంటూ భరోసా కల్పించి ఎవరైన కార్యకర్తను ముట్టుకుంటే చుట్టు నల్లమల అడవులే ఉన్నాయంటూ ఆచూకి కోసం గాలింపులు తప్పా మరోకటి ఏమి ఉండదంటూ ఘాట్‌గా కొందరికి హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తప్పుడు ఆలోచనలు మానుకోని మౌనంగా రాజకీయాలు చేస్తే అందరికి మంచిదే. లేకుంటే పౌరుషం రాజకీయాలు చేస్తే నాలో ఉన్న మరో రాజకీయం బయటికి తీయాల్సి వస్తుందంటూ ఘాట్‌గా సమాదానం ఇస్తున్నారు. గత రెండు రోజుల క్రితం ఆత్మకూరు పట్టణంలో జరిగిన వర్గా విబేదాలలో జరుగుతున్న రాజకీయంలో ఆత్మకూరు పట్టణంలో కొందరు కార్యకర్తలను నాయకులను టార్గెట్ చేస్తున్న వారికి సరైన గుణపాఠం చెప్పే విదంగా ప్రణాళికలు సిద్దం చేసుకుంటున్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను నాయకులను కాపాడుకోవడం తమ బాద్యత ఉంటుందని బావిస్తున్నారు. పౌరుషం ఉన్న రాజకీయాలు బుడ్డాతోనే సాధ్యం. నియోజకవర్గంలో తరతరాలుగా రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబం బుడ్డా కుటుంబం ఈ కుటుంబంలో మంచి తననానికి మారుపేరు ఉంది. పౌరుషం ఉన్న రాజకీయాలు బుడ్డాతోనే సాద్యమవుతుందని చెప్పవచ్చు. ఆకలితో ఉన్న వాడికి అన్నం పెట్టే చేతులతో ప్రజలు అభిమానం చాటుకుంటూ వరుసగా తమ కుటుంబానికి ఎన్నలేని ఆదరాభిమానాలు చూపిస్తున్నారు. రాయలసీమ ప్రాంతంలో పేరుమోసిన రాజకీయ నాయకులు ఎంత మంది ఉన్న వీరందరికి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఒక్కడే సమాదానం ఇచ్చే ధైర్యం ఉన్న ప్రజా నాయకుడని చెప్పవచ్చు. వర్గవిబేదాలు తప్పుడు ఆలోచనలు మానుకోని కలసి మెలసి రాజకీయాలు చేస్తే అందరికి బాగుంటుంది. లేకపోతే చుట్టునల్లమల అడవులే ఏ క్షణం ఏమి జరుగుతుందో ఎవరికి అర్థం కానీ పరిస్థితి ఉంటుంది. ఇప్పటికైన తప్పుడు ఆలోచనలు చేసే రాజకీయ నాయకులకు శ్రీశైలం నియోజకవర్గం నుంచి ఇదే ఘాట్ అయిన సమాదానం.

## జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి, ఆలూరు పార్టీపరిశీలకులు

**: పూలనాగరాజును కలిసిన గుమ్మనూరు నారాయణ**



**ఆలూరు రూరల్, జూలై 5, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డిని, అనంతపురం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, కడప ఆర్టీసి చైర్మన్, ఆలూరు పార్టీ పరిశీలకులు పూలనాగరాజును ఆలూరు వ్యవసాయమార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదోనిలో వారిని గుమ్మనూరు నారాయణ పూలమాలలు, శాలువలతో సత్కరించారు. ఆలూరు నియోజవకర్గంలో టిడిపి బలోపేతానికి మరింత కృషి చేయాలని వారు గుమ్మనూరు నారాయణకు సూచించారు.

## వ్యక్తిగత దూషణలు చేయడం సమంజసం కాదు

**– మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్**



**వెల్దుర్తి,జులై5,ప్రభాతవార్త:** వైకాపా నాయకులు పాత్రికేయుల సమావేశంలో నాపై వ్యక్తిగత దూషణలు చేయడం సమంజసం కాదని మాజీ ఎంపిపి,తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ. జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు.ఆయన తన స్వగృహంలో శనివారం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ తెదేపా నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.వెల్దుర్తి గ్రామ సర్పంచ్ భర్త ఇష్టానుసారంగా పనులు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు.అధికారుల పర్యవేక్షణ లేదు,అనుమతులు లేకుండా పనులు చేసు_న్నారని,మీకు బిల్లులు ఎలా వస్తాయో చూస్తామన్నారు.కొందరు చెప్పిన మాటలు విని వైకాపా మండల కన్వీనర్ మాట్లాడడం జరిగిందన్నారు.మీరు మా వల్లే పదవులు అనుభవించలేదా అన్నారు.మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లేకపోతే ఈ రాష్ట్రం అదోగతి పాలయ్యేదన్నారు.మీరు మీ ఐదేళ్ల పాలనలో ఏయే పనులు చేశారో చెప్పుకోవాలన్నారు.మా కుటుంబ సభ్యుల్లో అపోహాలు ఉంటాయి.మేము పరిష్కరించుకుంటామన్నారు.మేము 29 సంవత్సరాలుగా రాజకీయంలో ఉన్నామన్నారు. ఏ పార్టీ నాయకులను,ప్రతిపక్షాల వారిని నేను ఏనాడు వ్యక్తిగతంగా దూషణలు చేయలేదని భగవద్గీతపై ప్రమాణం చేసి చెప్తున్నానన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.మా నాయకుడు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబును వెల్దుర్తి మండలంలోని అన్ని వర్గాల నాయకులంతా కలిసిమెలిసి గెలిపించుకున్నామన్నారు.డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి హాయంలో జ్యోతిరావుపూలే బాలికల పాఠశాలను అద్దె భవనంలో ఏర్పాటుచేశామన్నారు.మాజీ మంత్రి కెఇ ప్రభాకర్ హాయంలో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల వచ్చిందన్నారు.పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు హాయంలో జ్యోతిరావుపూలే బాలికల పాఠశాలకు 11 ఎకరాలు భూమిని గుర్తించామని త్వరలోనే పాఠశాలను నిర్మిస్తామన్నారు.వెల్దుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త ఇఒను దుర్భాషలాడారని ఆరోపించారు.ఈ విషయంపై తాము ఫిర్యాదు చేశామన్నారు.పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల ప్రకారం తాము నడుచుకుంటామన్నారు.తమ వాళ్లు గత తెదేపా ప్రభుత్వంలో చేసిన అంగన్‌వాడీ భవనాలకు బిల్లులు రాకుండా చేశారన్నారు.మేము ఆద్యాత్మిక చింతనలో శాంతిని కోరుకుంటున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను సర్పంచ్‌గా పోటీచేసి 2 ఓట్లతో గెలిస్తే రాత్రికి రాత్రే మీరు అధికారులపై ఒత్తిడి చేసి మీ వాళ్లకు డిక్లరేషన్ ఇప్పించిన విషయం ప్రజలందరికి తెలుసన్నారు.తాను పదవులు వచ్చాక ప్రజలకు సేవ చేశానన్నారు. తెదేపా నాయకులు వీరభద్రుడు, ఐజయ్య, పూలరాముడు, మల్లికార్జున, కిట్టు, ఏసిఎం కిట్టు, బోయపాటి శీను, ఉప్పరి పరమేష్, హరి, రంగస్వామి, వడ్డె మహేష్, సూరి, నాగేంద్ర, రఘు, రాజేష్, సూర్యచంద్ర పాల్గొన్నారు.

## మహిళలను కించపరిచే సంస్కృతి మాది కాదు

**– జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు – వైకాపా నాయకులు లేని పోని అబద్ధాలు చెప్పారు.. – పైపులైన్ పగులగొట్టి ఉంటే వారిపై పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు..? – మీ నాయకుని హత్యకు మా ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు సంబంధం లేదని రామళ్లకోట పచ్చరబండపై ప్రమాణం చేశారు...**



**వెల్దుర్తి,జులై5,ప్రభాతవార్త:** మహిళలను కించపరిచే సంస్కృతి మాది కాదని జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం ఆయన తెదేపా నాయకులు టి.ఇ.బలరాంగౌడ్, బొమ్మన రమా కాంత్‌రెడ్డి, మండల నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. వైకాపా మండల కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో దళిత మహిళ సర్పంచ్‌ని అసభ్యంగా మాట్లాడారని ఆరోపించారు. తాము దళితులను తమతో పాటు కూర్చోబెట్టుకుంటామని వారిని గౌరవిస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చూస్తూ ఊరుకోమని ఆ మాటలు అన్నామన్నారు .మహిళ సర్పంచ్‌ను అనలేదన్నారు.తాను త్రాగునీటి సమస్య మీద నేను ఎంపిడిఓ, ఆర్‌డబ్లూ్యయస్ అధికారులతో మాట్లాడానన్నారు. హత్యకేసు ముద్దాయిలు పైపులైన్ పగులగొట్టారని అంటున్నారని వారే చేసి ఉంటే పోలీసులకు మీరు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు.ఇఒకు సర్పంచ్‌కు మాటలు లేవని ఇఒ మాకు స్పందించడం అంటున్నారు.మీరు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయకూడదా అన్నారు.ఇఒ అవినీతికి పాల్పడి ఉంటే జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేయాల్సిందని హితవు పలికారు.జలజీవన్ స్రవంతి కింద కొళాయిలు వేయకుండా మీ ఇష్టం వచ్చిన పనులు చేశారని ఆరోపించారు.అప్పటి డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి పదవీకాలం చివరిలో క్రిష్ణగిరి రిజర్వాయర్ నుంచి వెల్దుర్తికి నీటి పథకం మంజూరు చేయించారని అయితే ప్రభుత్వం దిగిపోయిందన్నారు.బొమ్మిరెడ్డిపల్లి గ్రామం ఫ్యాక్షన్ గ్రామమని అంటున్నారు.మా గ్రామం ప్రశాంతంగా ఉందని మీ పార్టీ వారు తెదేపా వెల్దుర్తి మండలంలో మెజారిటీ రావడం ఓర్వలేక మా వాన్ని హత్య చేయించారని మీరా మేమా ఫ్యాక్షన్‌ను ప్రోత్సహిస్తున్నదన్నారు.మీ వ్యాపారాలన్నీ ప్రజలకు తెలుసన్నారు.మా నాయకునిపై లేనిపోని ఆరోపణలు చేసి గత ఎన్నికల్లో మీ ఎమ్మెల్యే గెలిచిందన్నారు.మా నాయకుని చలవతో మీరు గెలిచారన్నారు.అయితే తమ నాయకుడు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఎంతో పవిత్రమైన రామళ్లకోట గ్రామంలోని వనంశ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉన్న పచ్చరబండపై ప్రమాణం చేసి మీ నాయకుని హత్యకు నాకు సంబంధం లేదని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు.మీ అక్రమాలు,మీ అవినీతి,మీ ఫ్యాక్షన్ రాజకీయాలకు ప్రజలు విసిగి మా నాయకుడు కెఇ శ్యాంబాబును పత్తికొండ ఎమ్మెల్యేగా 15 వేల మెజారిటీ ఈ నియోజకవర్గ ప్రజలు ఇచ్చారన్నారు.ప్రజలను మోసం చేయడం మానుకోవాలన్నారు.మీ నాయకుడు చెప్పమన్న మాటలు నీవు చెప్పావన్నారు.మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లోకి వెళ్లి అభివృద్ధి వైపు పయనించాలే కాని సభ్యత సంస్కారం లేకుండా అ క్కడకు ఇక్కడకు రా చూసుకుందాం అనడం సమంజసం కాదన్నారు.వెల్దుర్తి మండలానికి రూ.2.50 కోట్ల నిధులు రోడ్డు వచ్చాయన్నారు.వెల్దుర్తి పట్టణంలోనే రూ.50లక్షల పనులు చేయించామన్నారు.మాకు గ్రూపులు లేవు మేమంతా కలిసి మెలిసి ఉన్నామన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి మెలిసి గెలుచుకుంటామన్నారు.మా ధ్యేయం అభివృద్దే.తెదేపా నాయకులు టి.ఇ.బలరాంగౌడ్ మాట్లాడుతూ మా నాయకునిపై విమర్శలు చేయడం సరికాదన్నారు.ముందు మమ్మల్ని దాటుకొని పోండి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, తెదేపా నాయకులు టి.ఇ.బలరాంగౌడ్, మండల తెదేపా యువనాయకులు రమా కాంత్‌రెడ్డి, రామక్రిష్ణఆచారి, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, రామస్వామి, బజారు, మోష, కలుగోట్ల సర్పంచ్ మద్దిలేటి,సూదేపల్లి రామాంజనేయులు పాల్గొన్నారు.

## వైయస్సార్ టియుసి జిల్లా సెక్రటరీగా బోయ కన్నా



**ఆస్పరి,జులై 5,ప్రభాతవార్త:** వైయస్సార్సీపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా సెక్రటరీగా మండల పరిధిలోని పలకూరబండ గ్రామానికి చెందిన బోయ కన్నాను నియమించారు. ఈ సంధర్భంగా శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తాను పార్టీకి అనుగుణంగా పని చేసినందుకే తనను గుర్తించి జిల్లా కమిటీలో స్థానం కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనను నియమించేందుకు ఆలూరు ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీమోహన్‌రెడ్డికి, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే కోట్ల



**బేతంచెర్ల, జూలై 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని బుగ్గాని పల్లె, బుగ్గానిపల్లె తాండ, సిమెంట్ నగర్ గ్రామాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా అయా గ్రామాల నాయకులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి సంవత్సరకాలంలో అందిన పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అయా కుటుంబ సభ్యులను సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు అర్హులైనవారి వివరాలు రాసుకొని త్వరలో నమోదుచేసుకొని పెన్షన్లు, ఇళ్ళస్థలాలు ఇతర సంక్షేమ పథకాలను అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించడం జరిగింది. పలు కుటుంబాల్లో తల్లికి వందనం డబ్బులు నగదు వేయడం పట్ల చిన్నారులు ఆనందం వ్యక్తం చేస్తు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా బుగ్గానిపల్లె చివరిలో వెలసిన నాగలింగేశ్వరస్వామిని ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయా కార్య క్రమాల్లో నగర పంచాయితీ కమిషనర్ హరి ప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు, ఈఈలు, ఎస్ఐలు, యల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్నలక్ష్మీ, భీమేశ్వర్‌రెడ్డి, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, ఎరుకలి చెరువు శివ, వర్ధన్‌రెడ్డి, రాజశేఖర్, గౌరు రామిరెడ్డి, తిరుమలేష్ చౌదరి, ఉన్నం చంద్రశేఖర్, సతీష్, శ్రీధర్, బాలరాజు, సుభాన్, రాజేష్, నాగరాజు, ఉరుకుంద, రాముడు, పలువురు మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ద్విజయం చేయండి

**– సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి**



**బనగానపల్లె, జూలై 5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని వైయస్ఆర్ పార్టీ కార్యాలయం నందు విలేఖరుల సమావేశంలో వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రాంమోహన్‌రెడ్డి ఈనెల 8వ తేదిన మంగళవారం ఉదయం 8 గంటలకు దివంగత నేత ముఖ్యమంత్రి, రైతు భాందవుడు స ర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆద్వర్యంలో వారి స్వగృహం నుండి బేతంచెర్ల సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి వైయస్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి కేక్ కటేచేయబడునని సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల కన్వీనర్లు సభ్యులు ప్రజా ప్రతినిధులు, వైసీపీ అభిమానులు, కాటసాని అభిమానులు పెద్ద ఎత్తున హాజరయి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.

## వాసవీ డిగ్రీకళాశాలలో జాబ్‌మేళాకు విశేష స్పందన



**చాగలమర్రి, జూలై 5, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన చాగలమర్రిలోని వాసవీడిగ్రీకళాశాలలో నిర్వహించిన ఆల్ డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం జాబ్‌మేళా నిర్వహించారు.కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీసర్ నితిన్ మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాకు దాదాపు 50మంది హాజరు కాగా 20మంది ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ డిగ్రీకళాశాల కరస్పాండెంట్ బడిగెంచుల రఘురామ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో జాబ్‌మేళాలను విద్యార్థుల ముందుకు తీసుకువస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి మేళాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ శావుద్దిన్ మాట్లాడుతూ వాసవీడిగ్రీకళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నతంగా మంచిస్థాయిలో స్థిరపడ్డారన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్‌ఇచ్చి తీర్చిదిద్దుతామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. కరస్పాండెంట్ బడిగెంచలరఘురాం, సెక్రటరీ బొడ్డుపుల్లారెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ సత్యం, ప్రిన్సిపాల్ షావుద్దీన్, పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య



**మంత్రాలయం, జూలై05, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఓ మహిళ జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తలారి బోయ లక్ష్మి(31) అనే మహిళకు చిన్న వయస్సు నుండే మూర్ఛ వ్యాధి ఉంది. దీంతో పాటు ఈ మహిళకు ఆస్తమా, టీబీ వ్యాధులు కూడా ఉన్నాయి. సదరు మహిళకు బళ్లారి, రాయచూరు, కర్నూలు పట్టణాల్లో కూడా వైద్యం చేయించారు. అయినా కూడా మహిళకు అనారోగ్యం నుంచి కోలుకోలేదు. గత యేడాది కాలం నుంచి ఇంట్లోనే ఉంటుంది. అయితే మహిళ అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించే సరికి మహిళ మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షం



**వెలుగోడు, జూలై 5, ప్రభాతవార్త:** కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షమని తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్, మండ్ల శంకర్‌రెడ్డిలు అన్నారు. టిడిపి అధిష్టానం పిలుపుమేరకు ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు శనివారం వెలుగోడు పట్టణంలో బాష నగర్ మరియు 109వ బూత్‌లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం వీరభద్రుడు, మాజీ ఎంపీ టిసి రజి, మైనార్టీ నాయకులు ఇదాయత్ అలీఖాన్, యూనిట్ ఇంచార్జ్ డాక్టర్ జాకీర్ వుసేన్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, సీనియర్ నాయకులు వార్డు మెంబరు శీను, గోవిందు, బియ్యం ముర్తుజా, నూరుల్లా, పాల శంకర్‌రెడ్డి, ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తియిన సందర్భంగా గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి వేదిక నిర్వహించారు.

## అదనపు కట్నం కోసం వేధించినందుకు కేసు నమోదు

**– రుద్రవరం ఎస్ఐ మహమ్మద్‌రఫీ**



**రుద్రవరం, జూలై 5, ప్రభాతవార్త:** రుద్రవరం మండలానికి చెందిన ఒక వివాహిత మహిళ ఆళ్లగడ్డకు చెందిన వ్యక్తితో తల్లిదండ్రుల అంగీకారం లేకుండ ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంది. తర్వాత వ్యక్తి తరపు తల్లిదండ్రులు, బంధువులు పెళ్లికి ఒప్పుకోకుండ అయిష్టతను వ్యక్తపరిచారని ఎస్ఐ మహమ్మద్‌రఫీ శనివారం తెలి పారు. పెళ్లి చేసుకున్న భర్త కూడ తల్లిదండ్రుల మాట విని అందరు కలిసి వేధింపులకు గురిచేసి కులంపేరుతో దూషించినట్లు ఎస్ఐ తెలిపారు. అదనపు కట్నం తెస్తేనే సంసారం చేయించుకుంటామని తెలియజేశారన్నారు. దీంతో మహిళ మానసికంగా శారీరకంగా ఇబ్బందిపడి రుద్రవరం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వాడి వేడిగా సర్వసభ సందేశం



**ఆదోని రూరల్, జూలై 5, ప్రభాతవార్త:** సర్వసభ్య సమావేశంలో సర్పంచులు విన్నవిచ్చిన సమస్యలకు సంబంధిత అధికారులు సమాధానాలు చెప్పలేక పోయారు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో విజయ శేఖర అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బడాయి దానమ్మ హాజరయ్యారు. ఈ సమావేశంలో కొన్ని గ్రామాలలో అగ్రికల్చర్ అసిస్టెంట్ మరియు నీటి సమస్యల పై అధికారుల అధికారులకు పలుమార్లు విన్నవించిన సమస్యలు పరిష్కారం కావటం లేదని సర్పంచులు ఆరోపించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ విషయమై గత ఆరు నెలలకు అగ్రికల్చర్ అసిస్టెంట్ లేరని గోనబాయి సర్పంచ్ విన్నవించగా దానికి మండల వ్యవసాయ అధికారి సుధాకర్ సమాధానం చెప్పలేక నేను వచ్చి పది రోజులు అయింది అని సోమవారం నుంచి అన్ని ఆర్బికే సెంటర్లలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండే విధంగా చూస్తానని సమాధానం ఇచ్చి జారుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ జనార్ధన్. ఏపీఓ కృష్ణమూర్తి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీచేసిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బయ్య



**బండిఆత్మకూరు, జూలై 5, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు గ్రామంలో వాహనాల అకస్మిక తనిఖీల్లో భాగంగా బండిఆత్మకూరు పరిధిలో భవిష్య స్కూల్ బస్సును తనిఖీచేశారు. ఈతనిఖీల్లో ఫాస్ట్‌ఎయిడ్, డ్రైవర్‌కు యూనిఫాం, అటెండర్, ఫైర్ కిట్టు లేనందున రూ.2400లు జరిమాన విధినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్నిప్రైవేట్ స్కూల్స్ బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలని లేని యేడల చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో నిర్లక్ష్యం చేయరాదని డ్రైవర్‌కు లైసెన్స్ ఉ తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి వాహనదారులు తమ వాహనాలకు విధిగా ట్యాక్స్ కట్టాలని, డ్రైవింగ్ లైసెన్సులు తపనిసరిగా ఉండాలని సరైన ధృవపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలఅభివృద్ధి

**–ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ**



**రుద్రవరం, జూలై 5, ప్రభాతవార్త :** కూటమిప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమా అఖిలప్రియ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిలుకలూరు గ్రామంలో రూ.13లక్షల ఉపాధి నిదులతో నిర్మించిన సిసిరోడ్లను శనివారం ఎంఎల్ఏ ప్రారంభించారు. ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎంఎల్ఏ అఖిలప్రియ మాట్లాడుతూ సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా చిలుకలూరు గ్రామంలో ఇంటింటికి కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ గ్రామంలో రోడ్లు అన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరో రూ.30లక్షలు నిధులు అవసరమవుతాయన్నారు. త్వరలో గ్రామంలోని రోడ్లన్ని పూర్తిచేయడమే కాకుండ ప్రధాని రహదారిని పూర్తిచేసేందుకు రూ.39లక్షలతో ప్రతిపాదనలు పంపామన్నారు. ఎన్నికల ముందు ఈ గ్రామంలో తిరిగినప్పుడు మహిళలు బయటకు రావడానికి ఇబ్బందులు పడేవారన్నారు. నేడు స్వచ్ఛంధంగా మహిళలు పార్టీలకు అతీతంగా ముందుకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రుద్రవరం మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తామన్నారు. వైకాపా నాయకులు అభివృద్ధి చేయకుండ తమపై ఇష్టానుసారంగా విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి జరుగకపోవడంతోనే ప్రజలు ప్రతిపక్షహోదా కూడ ఇవ్వకుండ ఓటు హక్కుతో బుద్ధిచెప్పారన్నారు. అయినా వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వంపై బురదచల్లే కార్యక్రమాన్ని పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఆళ్లగడ్డనియోజకవర్గంలో వైకాపా నాయకులు అదికారంలో ఉండి చేసిన అవినీతిని బయటపెట్టాలని లక్ష్యంగా చేసుకున్నానంటే ఒక్కరిని కూడ వదలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మేము అభివృద్ధి, సంక్షేమం వైపు దృష్టిపెట్టడంతో కేసులు పెట్టకుండ వదిలేస్తున్నా మన్నారు. సుపరిపాలనలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటా మన్నారు. ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో తెలుగుగంగ ప్రధాన కాలువ ద్వారా పంటలు సాగుచేసే రైతులకు త్వరలోనే సాగునీరును విడుదల చేస్తామన్నారు. కొన్ని గ్రామాలకు పంటకాలువలు లేకపోవడం వలన రైతులకు తెలుగుగంగ సాగునీరు అందడం లేదన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో పంటకాలువల పనులు చేపట్టేందుకు త్వరలో చర్యలు తీసుకుంటామని అఖిలప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్‌వి.రంగనాయకులు,టిడిపి నాయకులు ముల్లారజాక్, యర్రంప్రతాపరెడ్డి, రామనాథరెడ్డి, అల్లాడి చంద్రశేఖర్, లక్ష్మికాంత్, బాలరాజు, నాగిరెడ్డి పల్లెచెరువు ప్రెసిడెంట్ లక్ష్మీనరసింహులు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అధికారులు తహశీల్దారు మల్లికార్జునరావు, ఎంపిడిఓ భాగ్యలక్ష్మి, ఎఇలు కమాల్‌సాహెబ్, సుబ్రమణ్యం, ఎస్ఐ మహమ్మద్‌రఫీ, ఎఎస్ఐ లు బాలన్న, భూపాల్‌రెడ్డి, పోలీసుసిబ్బంది మహేష్‌బాబు, పంచాయతీకార్యదర్శి మహేష్, సచివాలయ సిబ్బంది, ఉపాధిహామీ ఇసి సుబ్బన్న, పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌లో 553 కేసులు పరిష్కారం

**నందికొట్కూరు,జులై 5,ప్రభాతవార్త:** స్థానిక కోర్టు ఆవరణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 553 కేసులు పరిష్కారం అయినట్లు నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి శోభారాణి తెలిపారు. ఇందులో ఐపిసి కేసులు 27, ఎక్సైజ్ కేసులు 32, సివిల్ తగాదాలు4, ఈపి కేసు 1, ఎస్‌టిసి కేసులు 488, బ్యాంక్ పిఎల్‌సి కేసు 1, మొత్తం 553 పరిష్కారం అయ్యాయని జడ్జి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని రాజీతో కేసులు పరిష్కారించుకున్నందుకు అబినంధనలు తెలిపారు.

# బదిలీపొందిన ఉపాధ్యాయులని రిలీవ్‌చేసి వారి స్థానంలో విద్యావాలంటీర్‌లను నియమించాలి

**కర్నూలు విద్య, జూలై 5, ప్రభాతవార్త:** జిల్లాలో భారీ సంఖ్యలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు జరిగాయని వారి స్థానంలో రిలివర్ రాక అదేస్థానంలో కొనసాగుతున్న పరిస్థితి నెలకొందని ప్రభుత్వం వెంటనే వారిస్థానంలో విద్యా వాలంటీర్లను నియమించి బదిలీ, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులందరిని వెంటనే రిలీవ్ చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎస్టీయు భవన్ నందు ముఖ్య నాయకుల సమావేశంలో టికే జనార్ధన్ అధ్యక్షతన




నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరయా ్యరు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకు పశ్చి ప్రాంతంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయ ఖాళీలు ఏర్పడి బడుగు, బలహీన మైనార్టీ వర్గాల విద్యారు ్థలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉందని డిఎస్సీ నియామకాలు అములయ్యేంతవరకు విద్యావాంటీలర్లను నియమించాలని, ఉపాధ్యాయుల కేడర్ అప్‌డేట్ చేసి త్వరగా జీతాలు చెల్లించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలు అన్నింటిని దశలవారిగా మంజూరు చేయాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పెన్షన్‌సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముర్తుజా వలి, ఎల్లనాగరాజు, నాగేశ్వర్‌రావు, దేవదాస్ తదితరులు పాల్గొనా ్నరు.

## ఘనంగా రైతు సేవా సహకార సంఘం అంతర్జాతీయ వారోత్సవాలు

**పాములపాడు రూరల్, జూలై 5, ప్రభాతవార్త:** పాములపాడు రైతు సేవా సహకార సంఘం నందు 103వ అంతర్జాతీయ సహకార సంఘ వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహకార సంఘం అధికారి ఎన్ రామాంజనేయులు సబ్‌డివిజనల్ కో అపరేటివ్ ఆఫీసర్ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా



వారోత్స వాల సందర ్భంగా రైతు సేవా సహకార సంఘం జెండాను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సొసైటి తరుపున చేసినసేవలను వివరించారు. 103 సంవత్స రాల నుండి రైతులకు సుదీర్ఘంగా అనేక సేవలు సొసైటి అందించిందన్నారు. సొసైటి ద్వారా రుణాలు సబ్సిడీ రుణాలు, ఎరువులు, వివిధ రకాల సేవలు అందించిందన్నారు. సొసైటి సహకారంతో రుణాలు పొందిన రైతులు అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. రైతులకు ముందు ముందు మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం సొసైటి అవరణలో మొక్కలు నాటారు. వారోత ్స వాల సందర్భంగా విద్యార్థులకు జరిపిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో పాములపాడు సొసైటి మేనేజర్ లక్ష్మన్ నాయక్, ఆత్మకూరు మేనేజర్ రసూల్, మద్దురు సొసైటి సీఈఓ ముర్తుజా వలి, వేంపెంట సొసైటి సీఈఓ సునీల్, వివిధ గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు.

## నేడు కోడుమూరులో తాలుకా సిపిఐ మహాసభలు

**– సభలకు రాష్ట్ర కార్యదర్శి కె.రామక్రిష్ణ**

**కోడుమూరు,జులై 5, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రంలోని కోడుమూరులో ఆదివారం తాలుకా స్థాయి సిపిఐ మహాసభలను నిర్వహిస్తున్నట్లు మండల సిపిఐ కార్యదర్శి హమాలి రాజు తెలిపారు. ఈ మేరకు శనివారం మండల స్థాయి సిపిఐ అనుబంధ సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించేది కమ్యూనిష్టు పార్టీలేనన్నారు.




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ వాటి పరిష్కార దిశగా ప్రజలల్లో చైతన్య వంతులను చేస్తూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజా ఆందోళనకు సంసిద్ధం కావలంటే భవిష్యత్ రోజుల్లో కమ్యూనిష్టు పార్టీని బలోపేతం చేసుకోవాల్సి న అవసరం కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. ఇందులో భాగమే ప్రతి ఏటా నిర్వహించే సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం జరిగే ఈ మహాసభలకు కమూనిష్టు సోదరులు భారీగా తరలిరావలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అనుసంస్థల ప్రతినిధులు దూళ్ల భాస్కర్, మాధవస్వామి, ఎం.రాముడు, గద్దం నాగరాజు, శేషుకుమార్, బజారి, సుంకన్న, వెంకటేశ్వర్లు, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించండి

**కొలిమిగుండ్ల, జూలై 5, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ అవరణలో శనివారం ఎస్ఐ గోపాల్ ఆయన సిబ్బంది ఆటో డ్రైవర్లను మరియు ప్రజలను సమావేశ పరిచి ట్రాఫిక్ నియమాలు టూవీలర్ తోలేవారు హెల్మెంట్, లైసెన్సు తప్పక కలిగి ఉండాలని, ఆటో డ్రైవర్లు కూడ



లైసెన్సు కలిగి ఆటోలను కండిషన్‌గా పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని డ్రైవింగ్ సమయంలో ఎలాంటి మద్యం సేవించరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే ఏమైనా ప్రమాదాలు జరిగితే వారి కుటుంబాలు ఇబ్బంది పడతాయని జాగ్రత్తగా ఆటల్లో ఎక్కిన ప్రజలను గమ్య స్థానం చేర్చే బాధ్యత డ్రైవర్‌పై ఉంటుందని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని ట్రాఫిక్ నియమాలు పాటించి మీరు మీ కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ఈసందర్భంగా ఆటో డ్రైవర్లకు, ప్రజలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని ఈసందర్భంగా హెచ్చరించారు. లైసెన్స్ లేకపోయినా జరిమానాలు విధిస్తామని హెచ్చరికలు జారీచేశారు.

## విద్యాసంస్థల బస్సుల తనిఖీకి చేయాలి.

**: పి.ఎస్.ఎ. ఎస్ఎస్ఎ. డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాలు డిమాండ్.**

**ఆదోని, జూలై 5, ప్రభాతవార్త:** ఆదోని డివిజన్ పరిధిలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలను పణంగా పెడుతున్నాయని ఆరోపిస్తూ, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ అసోసియేషన్ పిఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు : పాగంటి.రాజు, సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్.ఎస్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు :



శివప్రసాద్ గౌడ్ , మరియు డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి : ఉదయ్ సంయుక్తంగా శనివారం ఆర్టిఓ కార్యాలయంలో ప్రాంతీయ రవాణా అధికారి( ఎం వి ఐ) శిశిర దీప్తి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, కార్పొరేట్ విద్యాసంస్థలు కేవలం లాభాపేక్షతో వ్యవహరిస్తూ విద్యార్థుల భద్రతను విస్మరిస్తున్నాయని తీవ్రంగా ధ్వజమెత్తారు. "పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు బస్సులకు సరైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు లేవని, పాతబడిన వాహనాలను మరమ్మతులు లేకుండానే నడుపుతున్నారని, టైర్లు అరిగిపోయి, బ్రేకులు సరిగా పనిచేయని స్థితిలో ఉన్నాయని" వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలుగా వారు డిమాండ్ చేస్తూ అనేక బస్సులు రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా, పాతబడి, సాంకేతిక లోపాలతో నడుస్తున్నాయి అలాగే డ్రైవర్లు నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనాలను నడుపుతూ ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్నారు, కిటికీలకు సరైన గ్రిల్స్ లేకపోవడం, అత్యవసర నిష్క్రమణ మార్గాలు మూసివేయబడి ఉండటం, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్సా పెట్టెలు లేకపోవడం వంటి తీవ్రమైన లోపాలను బస్సులు తిరుగుతున్నాయన్నారు, కొందరు డ్రైవర్లకు సరైన శిక్షణ, అనుభవం లేదని, అలాగే పిల్లలను పర్యవేక్షించడానికి ప్రతి బస్సులో ఉండాల్సి న అటెండర్లు లేరని ఆరోపించారు అలాగే సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకోవడం సర్వసాధారణంగా మారిందని, ఇది ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. విద్యార్థి సంఘాల నాయకులు ఎంవీఐ ని ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే ఒక ప్రత్యేక తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేసి, ఆదోని డివిజన్‌లోని అన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించని బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాటిని సీజ్ చేయాలని, సంబంధిత పాఠశాల యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలని కోరారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని, రవాణా శాఖ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈఎస్ఎ. ఎస్ఎస్ఎ. డిఎస్ఎఫ్, నాయకులు వినోద్,మురళీ, నవీన్ పాల్గొన్నారు.

## ఆ స్థలం తమకే చెందుతుంది..!

**: 15 ఏళ్ల క్రిందమే పట్టాలిచ్చారు**

**పెద్దకడబూరు, జూలై 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడబూరు లో స్థానిక కురువ వీధిలో 258 సర్వే నెంబర్లలో ఉన్న 14 సెంట్లు స్థలం శ్రీ భక్త కనకదాస్ కు అధికారులు కేటాయించారని కొంతమంది కాలనీ వాసులు బండలు పాతడం తగదని ఆ స్థలంలో నలుగురికి 15 క్రితమే కురువ కాలనీకి చెందిన కురువ పార్వతి, కోరి నరసింహులు, పూజారి నర్స మ్మ,




కోరి లింగన్న, లకు ఇంటి పట్టాలిచ్చారని బాధితులు కృష్ణమూర్తి కోరి నరసింహ కేపీ లక్ష్మన్న కోరే లింగన్న లు తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాస్ విగ్రహానికి కు కేటాయించిన స్థల వివాదం పరిష్కారమైందని చెప్పడం బాధాకరమన్నారు. ఆ స్థలం కోసం తాము 15 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని కోర్టు పరిధిలో ఉన్న భూమికి సంబంధించి స్థలములో ఏకపక్షంగా బండలు పాతడం ఏంటని ప్రశ్నించారు అధికారులు కూడా స్థలం విషయంలో ఏకపక్షంగా ముందుకు పోకూడదని తమకు న్యాయం చేసిన తర్వాతే ముందుకెళ్లాలన్నారు. ఆ స్థలంలో తాము కొట్టాలు కూడా వేసుకున్నామని ఇల్లు నిర్మించుకోవాలని కొట్టాలని తొలగించామని అంతలోనే ఆ స్థలంలో బండలు పాతారన్నారు. తమపై కుట్రతోనే తమ పట్టాలను రద్దు చేయించాలని ఉద్దేశంతో భక్త కనకదాస్ విగ్రహం స్థలం పేరుతో స్థలము చుట్టూ బండల పాతించారన్నారు. తమకు న్యాయం జరిగేంతవరకు ఆ స్థలం విషయమై పోరాడుతూనే ఉంటామని బాధితులు వాపోయారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి

**: నూతన స్మార్ట్ మీటింగ్ రద్దు చేయాలి**

**హోళగుంద, జూలై 5, ప్రభాతవార్త :** పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని సిపిఐ నిరసన మండల కేంద్రమైన హోళగుంద లో అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీ వెళ్లి విద్యుత్ కార్యాలయం చేరుకొని నిరసన తెలుపుతూ సంబంధిత విద్యుత్ అధికారులు మోనసాచ్చరికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా శనివారం సిపిఐ మండల కార్యదర్శి




మారప్ప మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు విద్యుత్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతూ పెంచిన విద్యుత్ త్ ఛార్జిలో తగ్గించాలని స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ప్రజలు ఒక్కో ఇంటికి 850 1500 1700 కరెంట్ బిల్ వస్తున్నాయని ప్రజల్ని విద్యుత్ పీడిస్తుందని ఎంతోమంది ఆవేదనకు గురవుతున్నారు. వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గించాలన కోరుతూ ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ కృష్ణయ్య సిపిఐ నాయకులు వెంకన్న సలాం సబ్ హిసహీత్ మస్తాన్వలి మహిళా సంఘం అధ్యక్షులు భూలక్ష్మి జాయిదమ్మ షేక్ అన్ బి కౌసర్ భాను పాల్గొన్నారు.

## విలీనమైనప్పటించి ఆర్టీసీ ఉద్యోగులకు అన్యాయం

**నందికొట్కూరు,జూలై 5,ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైనప్పటి నుండి ఎలాంటి ప్రమోషన్లు ఆర్టీసీ ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతున్నదని వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని రాష్ట్ర కార్యదర్శి పిఏ మజీద్ డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండవ రోజు ఎర్ర బ్యాడ్జిలు ధరించి రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో ధర్నా



చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత 15 ఏళ్ళుగా ఏపి పిటిడి నందు నియామకాలు లేనందున వేల సంఖ్యలో ఖాళీలు ఏర్పడ్డాయని వాటిని వెంటే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో ఆర్టీసీ కొత్తగా బస్సులు చేయాలన్నారు. కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీ వారిచే నడపాలని కోరారు. గత 2020 సంవత్సరం నుండి ఈహెచ్ఎస్‌లో సరిగా వైద్య సౌకర్యాలు సరిగా లేవని వైద్య సౌకర్యాలు పాత పద్ధతిలోనే ఆర్టీసీ రిఫరల్ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు కొనసాగించాలని కోరారు.అలాగే 1/19 సర్కులర్‌ను యధావిధిగా అమలు చేయాలని, బస్సులు బ్రేక్ డౌన్ అయినప్పుడు సంభంధిత మెకానిక్‌లను భాధ్యులుగా చేస్తూ అక్రమ చార్జ్‌సీట్లు ఇవ్వడం దారుణమని రీజినల్ వర్కింగ్ ప్రసిడెంట్ జి.వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి మరియు అసిస్టెంట్ కార్యదర్శి మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే ప్రజలకు సుపరిపాలన

**-సల్లానాగరాజుయాదవద్**

**చాగలమర్రి, జూలై 5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుతోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు యాదవ్ పేర్కొన్నారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని 217వ బూత్‌లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ఆళ్లగడ్డ



ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ ఆదేశాలమేరకు సల్లానాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో టిడిపినేతలు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం, సాధించిన ప్రగతి ప్రజలకు వివరించారు. నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమపథకాలు, అందించబోయే పథకాలను వివరించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్‌సిక్స్‌లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేశామన్నారు. మరికొన్ని పథకాలు త్వరలో అమలవుతాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ఉంటాయని సల్లానాగరాజు అన్నారు. టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు, వీరంరెడివ్దభాస్కరరెడ్డి, సుద్దపల్లెవలి, టైలర్‌బాష, చోటు, మోహన్‌క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## లాల్‌స్వామికి ప్రత్యేక ఫతేహాలు నిర్వహించిన మాజీ ఎంఎల్ఏ

**చాగలమర్రి, జూలై 5, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని చిన్నమకానం కాలనీలో వెలసిన హజరత్ లాల్ స్వామికి ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి శనివారం ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. మండలకేంద్రమైన చాగల మర్రిలోని వైకాపా నాయకుల ఆహ్వానం మేరకు గ్రామంలో జరుగుతున్న మొహర్రం పండుగ సంద ర్భంగా హజరత్‌లాల్‌స్వామిని దర్శించుకుని ప్రత్యేక



ఫతేహాలు సమర్పించారు. ఈ సందర్భంగా లాల్‌స్వామి కమిటీ అధ్యక్షులు చక్రంబీడి అధినేత ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ముళ్లషబ్బీర్ అహ్మద్ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. మండల అధ్యక్షులు వీరభద్రుడు, ఉపాధ్యక్షులు, ఉపసర్పంచ్ మహమ్మద్, సోహెల్, వెంకటరమణ, రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం

**ఆదోనిలీగల్, జూలై05, ప్రభాతవార్త;** కర్ణాటక నుంచి అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ సీఐ సుభాషిణి తెలిపారు. శనివారం అక్రమంగా కారు(ఏపీ26 ఎఎఫ్037)లో 14 కర్నాటక మద్యం బాక్సులను తరలిస్తూ ఆదోని పట్టణానికి చెందిన మల్లికార్జున, హరిశ్చంద్రలు పట్టుబడ్డారన్నారు. కారును, మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు



చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కర్ణాటక మద్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీలి షికారి పేటలో సారా తయారీ కేంద్రాలపై దాడులు

**నందికొట్కూరు,జూలై 5,ప్రభాతవార్త:** జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సూచనల మేరకు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూప రింటెండెట్ రాముడు, ఎక్సైజ్‌శాఖ సి.ఐ.రామాంజ నేయులు ఆధ్వర్యంలో నవోదయ2.0 భాగంగా శని వారం పట్టణంలోని నీలిషికారిపేటలో సారా తయారి స్థావరాలపై దాడులు నిర్వహించారు. దాడుల



లో షికారి ముకింద్ర అనే వ్యక్తిని అరెస్టు చేసి 30లీటర్ల నాటుసారా సీజ్ చేసి 300 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు వారు తెలిపారు. నాటుసారా తయారి చేయడం అమ్మడం వంటి కార్యక్రమాలు మాని వేయడంకోసం పునరావసం కల్పించే కార్యక్రమాలలో భాగంగా నందికొట్కూరు మెప్మా సి.ఎం.ఎం.శాంతకుమారి ఆధ్వర్యంలో నీలిషికాఆరి పేటలో పొదుపు సంఘం వారినిఅందరిని కలిసి వారికి ఋణాలు ఇప్పించేందుకు ఉన్న అవకాశాలపై చర్చించారు. స్థానిక సహకార బ్యాంక్ మేనేజర్ నాగరాజు కలిసి ఒక సంఘానికి లోన్ అధిక మొత్తం ఇప్పించేందుకు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.జఫరుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

## నీటికుంటలో పడి వృద్ధురాలి మృతి

**దేవనకొండ, జూలై05, ప్రభాతవార్త;** మండలంలోని పి.కోటకొండ గ్రామానికి చెందిన పాడే చెన్నమ్మ(80) అనే వృద్ధురాలు ఈదులదేవరబండ పెట్రోల్ బంకు వెనక ఉన్న నీటికుంటలో పడి శనివారం మృతిచెందారు. మృతురాలికి గత కొనిన నెలల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ ఉండేదని, జీవితంపై విరక్తి చెంది మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని విచారించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.

## మంత్రి బీసీకి పుట్టిన రోజు వెల్లువలు

**: నాయకులు, కార్యకర్తలు**

**కొలిమిగుండ్ల, జూలై 5, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి ఆయన పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని ఎంతగానో ప్రేమించే మా నాయకుడు బీసీ జనార్ధన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బందార్లపల్లె కళ్యాణ్‌రెడ్డి, నందిపాడు శివశంకర్‌రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



## హరివరంలో సుపరిపాలనలో తొలి అడుగు

**ఆళ్లగడ్డ , జూలై 5, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామంలో శనివారం బూత్ కన్వీనర్ మద్దూరు చెంద్రాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. ఈకార్యక్రమంలో బూత్



కన్వీనర్ ఎం పి చెన్నుడు, టిడిపి నాయకులు నారాయణరెడ్డి, నరేష్, రాఘవరెడ్డి, శేఖర్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వటాలలో చోరీ జరిగిన ఇంట్లో తనిఖీ

**కొలిమిగుండ్ల, జూలై 5,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామంలోని గజ్జల రాంమోహన్ ఇంటోల దొంగతనం జరిగిందని వచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల సిఐ ఎం రమేష్‌బాబు మరియు జిల్లా హెడ్‌క్వార్టర్స్ నుండి డ్వాగ్‌స్వ్కాడ్‌ను పిలిపించి ఫిర్యాదు చేసిన ఇంటిని మరియు ఇంటిచుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించి విచారణ చేస్తున్నట్లు సిఐ రమేష్‌బాబు తెలిపారు.



## గోనెగండ్లలో విచిత్ర వేశధారణలతో అకట్టుకుంటున్న భక్తులు

**గోనెగండ్ల జూలై 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత మూడు రోజులుగా చిన్న సరిగెత్తు,పగటి సరిగెత్తు,పెద్ద సరిగెత్తు వేడుకలను భక్తులు కులమతాలకు అతీతంగా భక్తి శ్రద్దలతో జరుపు కుంటున్నారు. ఉదయం నుంచి భక్తులు పీర్ల చావిడిల దగ్గరకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.



మొక్కులు తీర్చుకున్నారు.పీర్ల దేవుళ్లకు పూల దండలతో అలంకరించారు.భక్తులు చావిడిల దగ్గర చిందులు తొక్కారు. పలు విచిత్ర వేశదారణలతో భక్తులు స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. విచిత్ర వేశాలను గ్రామస్థులను అలరించారు.మొహరం వేడుకలు నిర్వహిస్తున్నట్లు ముజావర్లు ముల్లా పెద్ద వలి,ముల్లా మస్తాన్,చిన్న రంగూల్ భాషా తెలిపారు.

## టీడీపీ తోనే గ్రామాల అభివృద్ధి

**గోనెగండ్ల,జూలై.5,ప్రభాతవార్త :** టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని ఒంటెదుదిన్నె గ్రామ టీడీపీ అధ్యక్షుడు రమేష్‌ఆచారి అన్నారు.శనివారం ఒంటెదుదిన్నె గ్రామంలో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వం ఎర్పడిన ఏడాది కాలంలో అభివృద్ధి పనులు ఏమి



జరిగాయి.ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు.ఏడాది కాలంలో గోనెగండ్ల మండలంలోని పలు గ్రామాలలో రూ.4.65కోట్లతో సీసీరోడ్లు,డ్రైనేజి ఏర్పాటు చేశామని తెలిపారు.గ్రామంలో టీడీపీ బలమైన కార్యకర్తలను కలిగి ఉన్నారని వచ్చే స్థానిక ఎన్నికలలోపు మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహకారంతో మరింత బలపడుతుదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒంటెదుదిన్నె గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరీ దేవి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లె, జూలై 5, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానం ఆలయానికి శనివారం నందికోట్కూరు వాస్తవ్యులు మాదం తరుణ్‌కుమార్ మరియు తులసి ప్రత్యూష వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.30 వేల చందాను డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## సహకార సంఘాలతో సుస్థిర అభివృద్ధి

**తుగ్గలి,జూలై 5,ప్రభాతవార్త:** సహకార సంఘాలతోనే సుస్థిర అభివృద్ధి సాధించ వచ్చని ఉప్పరపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో గిడ్డయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఉప్పరపల్లి సొసైటి కార్యాలయంలో 103వ అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవ వేడుకలను జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సుస్థిర అభివృద్ధికై సహకారం అనే నినాదంతో ప్రతి ఏడాది జూలై మొదటి శనివారం అంతర్జాతీయ సహకాఆర దినోత్స వం జరుపుకోవడం జరిగిందన్నారు. రైతుల కొరకే



సహకార సంఘాలు ఏర్పాడ్డాయని దీంతో రైతులకు రుణ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. అసిస్టెంట్ సీఈవో నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్, రైతులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం

**– కేసుల పరిష్కారానికి ఏకైక మార్గం లోక్ అదాలత్– లోక్ అదాలత్ ద్వారా 859 కేసులు పరిష్కారం – రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ**

**ఆదోనిలీగల్, జూలై05, ప్రభాతవార్త;** కేసులను పరిష్కరించుకునేందుకు ఇద్దరూ రాజీ అయితే ఓడినట్టు కాదని, ఇద్దరూ గెలిచినట్లు అని, రాజీ మార్గమే రాజమార్గమని, కేసుల సత్వర పరిష్కారానికి ఏకైక మార్గం జాతీయ లోక్ అదాలత్ అని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ, సీనియర్ సివిల్ జడ్జి జి.యజ్ఞ నారాయణలు అన్నారు. ఈ మేరకు శనివారం ఆదోని జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులను జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ పరిష్కరించారు. ఇందులో క్రిమినల్ కేసులకు



సంబంధించి 790, సివిల్ కేసులు 54, వాహనాల ప్రమాదాల కేసులు 15 పరిష్కారమయ్యాయన్నారు. దాదాపు 859కి పైగా కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైనట్లు చెప్పారు. ఏదేమైనా సమయం వృథా గాకుండా జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో కేసులు సత్వర పరిష్కారమవుతున్నాయని, ఈంతో బాధితులు ఊరట చెందుతున్నారని జడ్జి పేర్కొన్నారు. సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసి రామాంజనేయులు యాదవ్

**తుగ్గలి,జూలై 5,ప్రభాతవార్త:** ఇటీవల వైసిపి రైతు విభాగపు జిల్లా ఉపాధ్యాక్షులుగా నియమించబడిన రామాంజనేయులు యాదవ్ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆంధోళనలు



చేపట్టేందుకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఉచిత హామీలు ప్రజలను అప్పుల ఊబిలో నెట్టడమే తప్ప సంక్షేమము ఏమిలేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు ఫణిభూషణ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సోల రంగన్న,పక్కీరప్ప, అమీనాబాద్ హనుమేష్ యాదవ్,జొన్నగిరి ఓబులేష, దాసరి నారాయణ, ఎం.బై.సూర్యచంద్ర పాల్గొన్నారు.

## పంతాలు వీడి ప్రజల అవసరాలు తీర్చండి

**వెల్దుర్తి,జులై5,ప్రభాతవార్త:** పంతాలు వీడి ప్రజల అవసరాలు తీర్చాలని విశ్వహిందూపరిషత్ ప్రచారకర్త వెంకటనాయుడు అన్నారు. గత రెండు రోజులుగా గ్రామంలో రాజకీయం పంతాలతో వేడెక్కిందన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ పంతాలకు పోకుండా ప్రజల కనీస అవసరాలు త్రాగునీటి సమస్య తీర్చాలని కోరారు. నేడు ఓ రాజకీయనాయకులు భగవద్గీతపై ప్రమాణం చేసి మాట్లాడింది సోషల్‌మీడియాలో చూశానన్నారు.ఆ పవిత్రమైన గ్రంథాన్ని రాజకీయంలోకి తీసుకురావద్దన్నారు.

# అర్హులైన వారందరికీ ఇంటి పట్టా మంజూరు చేయండి

**: ఆదోని డివిజన్ లో 4,540 దరఖాస్తులు.: ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోని జూలై 5 ప్రభాతవార్త :**
అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం మంజూరు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శనివారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదోని డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు మరియు మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...ఇప్పటి వరకు ఇంటి పట్టా కొరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని దరఖాస్తులు అర్హులు ఉన్నారు అని ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు మరియు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలాన్ని అర్హులైన వ్యక్తులకు ఇంటి పట్టా రూపంలో మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలనే దృష్టితో, అనుకూలమైన స్థలాలను వెంటనే గుర్తించి, అవసరమైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు న్యాయంగా, పారదర్శకంగా, అర్హతల ప్రమాణాలు పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఇంటి స్థలం లేని పేద కుటుంబాలకు భద్రత కలిగిన నివాసం కల్పించాలనే ప్రభుత్వ సంకల్పం మేరకు ప్రతి ఒక్క అర్హునికి స్థలం మంజూరు చేయాలి అని తెలిపారు. ఆదోని డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు మొత్తం 4,540 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును పూర్తి స్థాయిలో వెరిఫికేషన్ చేయాలని, అర్హత లేని దరఖాస్తులను తిరిగి పరిశీలించి సక్రమమైన రిపోర్ట్ రూపొందించాలని సంబంధిత తహశీల్దార్లకు సూచించారు. డివిజన్‌లో అత్యధికంగా ఆదోని రూరల్ 551, ఆదోని అర్బన్ 2,256 దరఖాస్తులు నమోదయ్యాయని పేర్కొన్నారు. వీటన్నిటికీ సమగ్రంగా పరిశీలన జరిపి, అర్హులను ఖరారు చేయాలని ఆదోని తహశీల్దార్‌ను ఆదేశించారు. కార్యాలయపు పరిపాలన అధికారి కె. వసుంధర , మున్సిపల్ కమిషనర్ కే. కృష్ణ, డివిజన్ లోని తహశీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో రూ.150కోట్లతో అభివృద్ధి - ఎంఎల్ఏ బుడ్డా

**ప్రజా సంక్షేమం అభివృద్దే లక్ష్యం : ఎంఎల్ఏ బుడ్డా**



**ఆత్మకూరు, జూలై05, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా సుపరిపాలన తొలి అడుగు అంటూ ప్రజలో సంక్షేమ పథకాలను వివరిస్తు అర్హులైన లబ్దిదారులకు కావాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేసే దిశగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ముష్టపల్లె గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమం ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏడాది పాలనలో శ్రీశైలం నియోజకవర్గం రూ.150కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబాని కలసి ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయం అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకోని ఉంటే ఆ పిల్లలను రూ.15వేలు తల్లుల అకౌంట్‌లో జమ చేయడం జరిగిందన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు రవీంద్ర బాబు, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, విఆర్ ఎస్పీ ప్రాజెక్టు చైర్మన పోచా మల్లికార్జునరెడ్డి, టిడిపి సీనియర్ యువ నాయకులు మహనంది రాజేంద్రారెడ్డి, నాయకులు శివప్రసాద్‌రెడ్డి, దినకర్‌రావు, మాజీ ఎంపిటిసిలు శివశంకర్‌శర్మ, శ్రీనివాసులు, కొండలరావు, డీలరుల అసోసియేషన్ నాయకులు శివప్రసాద్‌రావు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏకధాటిగా పారుతున్నా బోరు ..!

**: మోటార్ వేయకుండానే బోర్ నుంచి వస్తున్న నీళ్లు...**
**: ఆసక్తిగా చూస్తున్న రైతులు**



**పెద్దకడబూరు జూలై 6 ప్రభాతవార్త :**
మండల పరిధిలో బాపులదొడ్డి గ్రామానికి చెందిన వందగల్ నరసింహులు అనే రైతు పొలంలో వేసిన వ్యవసాయ బోరు ఏకధాటిగా పారుతుంది మోటర్ వేయకున్నా భూమిలోనుండి నీరు ఉబికి పైకి వస్తున్నాయి గత వారం రోజులుగా వర్షాలు బాగా కురుస్తూ ఉండడంతో భూమిలో నీటి జలాలు ఎక్కువై ఇలా మోటార్ ఆన్ చేయకున్నా బోర్ నుంచి నీళ్లు వస్తున్నాయని చుట్టుపక్కల రైతులు తెలిపారు తమ బోర్ నుండి నీళ్లు రావడం పట్ల రైతు నరసింహులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# మొహరం వేడకల్లో మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్‌రెడ్డి



**నంద్యాల, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధిః**
బనగానపల్లె పట్టణంలో మొహరం వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా ప్రారంభమైన నేపథ్యంలో నేటి రాత్రి పట్టణంలో అస్థానంలో మొహరం వేడుకలకు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, డోన్ ఆర్డీఓ కెపి నరసింహులు, నంద్యాల జిల్లా మైనార్టీ వేల్ఫేర్ అఫీసర్ సబిహ పర్విన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆస్థానంలో మొహరం వేడుకలకు రూ.10 లక్షల నిధులు కేటాయించడంతో ఆనందం వ్యక్తం చేస్తు ముఖ్యమంత్రికి, మంత్రులకు నవాబ్ మీర్ ఫజిల్ అలీఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఆస్థానం వరకు మైనార్టీలతో కలిసి పాదయాత్రగా వెళ్లి ఆస్థానం నందు నవాబు ఆహ్వానం మేరకు "పూలసేర దట్టి"ని ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా సమర్పించారు. ప్రతి ఏటా సాంప్రదాయబద్దంగా జరిగే కార్యక్రమానికి నవాబు వారసులు మీర్ ఫజిల్ అలీఖాన్, బంగారు పీర్లకు దట్టిలు కట్టి ఈ వేడుకల సాంప్రదాయం కొనసాగిస్తు నవాబు వారసుల సోదరులతో కలసి బీసీ జనార్ధన్‌రెడ్డి, సహచర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముస్లింలతో కలిసి అస్థానంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అస్థానంలో జరిగే మొహరం వేడుకలకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.10 లక్షలు సహాయం అందించామన్నారు. ప్రతి ఏడాది ఈ అనవాయితీ కొనసాగాలని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కోరారని అందుకు తాము సైతం సహకరిస్తామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. రాష్ట్రంలోనే మొహరం వేడుకలు బనగానపల్లె పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. గత బీసీ జనార్ధన్‌రెడ్డి కోరిక మేరకు షాధికాన నిరా ్మణానికి నిధులు కేటాయించామని భవిష్యత్తులో మరిన్ని నిధులుకేటాయించి షాధిఖాణాను పూర్తిచేయడానికి సహకరిస్తామన్నారు.

# మహానందిలో నేడు తొలి ఏకాదశి వేడుకలు

**మహానంది, జూలై 5, ప్రభాతవార్తః**
తొలిఏకాదశి పర్వదినం పురస్కరించుకొని మహానందిలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నటుల ఆలయ వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కామేశ్వరి సమేత మహానందీశ్వరస్వామి వారి మూల ముహుర్థాలతో పాటు ఉత్సవమూర్తులకు విశేష అభిషేకాలు, తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఏకాదశిరోజు స్వామికి అమ్మవార్లకు కేవలం ఫలాలు మాత్రమే నివేదన సమర్పిస్తామని చెప్పారు. వివిధ రకాల ద్రవ్యాలతో మూలికలతో ఆలయ సిద్ధి పూజలు ఉంటాయన్నారు.

# బొగద టర్నెల్ వద్ద వ్యక్తి మృతి

**మహానంది, జూలై 5,ప్రభాతవార్తః**
నంద్యాల-గిద్దలూరు నల్లమలలోని రైలు మార్గంలో గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందాడు. ఈఘటన శనివారం చోటు చేసుకుంది. నంద్యాల రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఖలీల్ అహమ్మద్ వివరాల మేరకు నంద్యాల నుంచి నర్సారావు పేటకు టిక్కెట్ తీసుకున్న ఓ వ్యక్తి బొగద టర్నెల్ వద్ద మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి వయసు సుమారు 60 సంవత్సరాలు ఉంటుందన్నారు. మృతిచెందిన వ్యక్తి వద్ద ఎలాంటి అధారాలు లభించలేదని తెలిపారు. ఏవరైనా గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.



# పార్టీ అధిష్టానం అదేశాల మేరకే నాయకులు, కార్యకర్తలు పని చేయాలి



ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు లను నియోజకవర్గ ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్లుగా నియమించిందన్నారు..

**కర్నూలు, జూలై 5 ప్రభాతవార్త ప్రతినిధిః**
పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు...ఎంపీ బస్తిపాటి నాగరాజుపార్టీ అధిష్టానం అదేశాల మేరకే నాయకులు, అధికారులు పని చేయాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు. కర్నూలు జిల్లా ఆస్పరిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డిల తో కలిసి ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఆలూరు టిడిపి లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, ఎక్కడా వర్గ విభేదాలు లేకున్నా పార్టీ తలపెట్టె ప్రతి కార్యక్రమంలో అందరిని సమన్వం చేయడానికి తనతో పాటు జిల్లా నియోజకవర్గం లో ఎలాంటి సమస్యలు ఉన్నా కమిటీ దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందన్నారు.. కార్యకర్తలకు న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనేనని, అందుకు నిదర్శనం సాధారణ ఎంపీటీసీ గా ఉన్న తనని ఎంపీగా చేయడమేనన్నారు.. పార్టీకి వ్యతిరేకంగా పని చేసే వారి పై క్రమ శిక్షణ చర్యలు తప్పవని ఎంపీ హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మండల టిడిపి అధ్యక్షుడు పరమ రెడ్డి , మాజీ జెడ్పిటీసీ మురళి రెడ్డి మరియు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం..!

**: పీ4 తొలి సమావేశంలో రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్**



**కర్నూలు జూలై 5, ప్రభాతవార్త ;**
శనివారం పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి స్వర్ణాంధ్ర పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్, పార్టనర్షిప్) తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మార్గదర్శి బంగారు కుటుంబాల ఎంపిక అర్హతలు పక్కాగా పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 2029 నాటికి నియోజకవర్గంలో 100 అర్హులందరికీ ఇళ్ళులు తప్పనిసరిగా ఉండాలని, అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల స్థితిగతులను పరిశీలించి, అవసరమైన ఆధునికీకరణ పనులను చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని, పాతబస్తీలో విచ్చలవిడిగా ఉన్న కరెంట్ తీగల సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రధాన రహదారుల వెంట గోడలను శుభ్రపరిచి పెయింటింగ్ వెయ్యాలని, మొక్కలు నాటడం మరింత వేగవంతం చేయాలన్నారు. పార్కింగ్, వెండింగ్ జోన్ల ఏర్పాటు, పున్నమి రెస్టారెంట్ వెనుక ఖాళీ స్థలంలో వెండింగ్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు రహదారులపై ఆక్రమణలు తొలగించాలని, టిడ్కో గృహాల అభివృద్ధికి శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వం రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. తొలి సమావేశంలో పీ4 అమలు, ప్రధాన సమస్యల పరిష్కారం, అనేక అంశాలపై చర్చించామని వెల్లడించారు. భవిష్యత్తులో పేదరికం లేని సమాజాన్ని నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా తాను ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పీ4 ద్వారా సంక్షేమ పథకాల కోత ఉండదని, ఇది సంక్షేమానికి అదనమని సీఎం స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం, నిరంతర గైడెన్స్ ఇవ్వడం వంటివి మార్గదర్శులు బాధ్యత తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, సిఎంఎం భాస్కర్ రెడ్డి, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో.. రచ్చ రచ్చ..!

**: తనపై జరిగిన దాడి సంఘటనపై మాజీ మంత్రి ఏ రాసు సీఎంకు లోకేష్ కు ఫిర్యాదు..**
**: అధిష్టానం సీరియస్.. పార్టీ కార్యాలయానికి రావాలని హుకుం జారి...**
**: కేసులు పెడితే పార్టీ ప్రతిష్ట దిగజారుతుంది...**



**నంద్యాల, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధిః**
రాష్ట్రంలో సుపరిపాలన మొదటి అడుగు కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం జరిగిన సంఘటనపై అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంపీ బైరెడ్డి శబరి ఈ కార్యక్రమంలో పాల్గొంటే టిడిపి వ్యతిరేక వర్గీయులకు వచ్చిన నష్టమేమిటని ప్రశ్నించారు. ఏడు నియోజకవర్గాల కామ పార్లమెంట్ సభ్యురాలని పేర్కొన్నారు.నా ఇంటిపై దాడి చేశారు నన్ను చంపాలని కుట్ర పన్నారు. నేను కేసులు పెడితే పార్టీ ప్రతిష్ట ఇంకా దిగజారుతుందని పేర్కొన్నరు. జరిగిన సంఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఎన్నికల ముందు వరకు ఎన్నికలలో కూడా సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని టిడిపి పార్టీ అభ్యర్థి అయిన బుడ్డా రాజశేఖర్ రెడ్డి గెలుపునకు కృషి చేశానని పేర్కొన్నారు. 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని పేర్కొన్నరు. ఆత్మకూరు నియోజకవర్గంలో 20 సంవత్సరాలు పాణ్యం నియోజకవర్గంలో 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా కూడా పనిచేశానని పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తల కు నాపై ఎందుకు అంత అక్రోషం ఎందుకో వచ్చిందో అందుకు ఎవరు నాపై దాడికి ఎవరు ప్రయత్నం చేశారు. అన్ని విషయాలను అధిష్టానానికి అన్ని విషయాలతో ఆధారాలతో ఫిర్యాదు చేశానన్నరు. జరిగిన సంఘటనను అధిష్టానం దృష్టికి తెచ్చానన్నారు. పోలీసులు కూడా కార్యకర్తలను చదరగొట్టకుండా నన్ను నంద్యాలకు తరలించటం లో ఉన్న ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. టిడిపి పార్టీలో జరుగుతున్న ఈ రచ్చ పార్టీ ప్రతిష్టను దిగదార్చుతోందని పేర్కొన్నారు. పోలీసులు అడ్డుకున్నప్పటికీ కూడా నాపై దాడి ప్రయత్నించారని పేర్కొన్నారు. దెబ్బలు తగిలిన ప్రాంతాన్ని చూపించారు. మా ఇంటి పై రాళ్లు ఎందుకు వేశారు అని ప్రశ్నించారు. మా ఇంటి పైన నా పైన ఎందుకు దాడి చేశారని ప్రశ్నించారు. ఒక్క రూపాయి పైసలు తీసుకోకుండా ఎలక్షన్ కోసం నా సొంత డబ్బులతో కష్టపడి తిరిగానని పేర్కొన్న రు. నంద్యాల ఇన్చార్జి ప్రభాకర్ చౌదరికి ఫిర్యాదు చేశానన్నారు. మీ రాజకీయాలకు తట్టుకోలేక నేను నంద్యాల కర్నూలు జిల్లాలను వదిలి పెట్టేసానని ప్రభాకర్ చౌదరి పేర్కొంటూ విశేషం. పార్టీ ఇమేజ్ రోజురోజుకు దిగజారి పోతుంది అన్నారు. ఇలాంటి సంఘటనతో వైఎస్ఆర్సిపి పార్టీకి సంకలు కొట్టినట్టు అవుతుందన్నారు. నాకు బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఎలాంటి విభేదాలు లేవన్నారు. హై కమాండ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. పార్టీ నిర్ణయానికి వదిలేసాను అన్నారు. పార్టీ హై కమాండ్ ఏమో మీరు గ్రామ గ్రామాన తిరిగి ఫోటోలు అప్లోడ్ చేయండి అని చెబుతున్నారు. ఎమ్మెల్యేలకు మేము తిరగటం ఇష్టం లేదని తెలుస్తుంది. వైసీపీ పార్టీ కంటే ఈ పార్టీ రోజురోజుకు దిగజారి పోతుందని ఆరోపించటం విశేషం. భవిష్యత్తులో నేనంటే ఏదో చూపిస్తాను ఏ రాసు పేర్కొనటం విశేషం. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరిగితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు.

# మొక్కలు పెంచితేనే.. ఆరోగ్యం

**- పచ్చదనంతోనే భవిష్యత్తు : బీసీ ఇందిరారెడ్డి**



**బనగానపల్లె, జూలై 4, ప్రభాతవార్తః**
పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు రోడ్లు మరియు భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పుట్టన రోజును పురస్కరించుకొని బనగానపల్లెను పచ్చదనంతో నింపాలనే మహోన్నత ఆలోచనతో ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో చెట్టుతో స్నేహం మొక్కలు నాటే కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టడం జరిగింది. డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సుమారు 200 మొక్కలను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు నాటారు. ఈసందర్బంగా బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ బనగానపల్లె వాతావరణం వేడిగా ఉంటుందని అలాంటి వేడి తీవ్రతను తగ్గించేందుకు మొక్కలు నాటడం ఉత్తమ మార్గమని మొక్కలను నాటి వాటిని మన పిల్లల వలే సంరక్షిస్తే అనేక జంతువులను సంరక్షించవచ్చని తెలిపారు. మన భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్‌తో కూడిన ఆహ్లాదకర వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. బనగానపల్లెను హరిత బనగానపల్లెగా తీర్చిదిద్దే లక్ష్యంతో తానే స్వయంగా రూ.30 లక్షల వ్యయంతో కడియం నర్సరీ నుండి తెప్పించిన 5 వేల మొక్కలను పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బనగానపల్లె ప్రజలు విద్యార్థుల భాగస్వామ్యంతో హరిత, ఆహ్లాద ప్లాస్టిక్ రహిత ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లలిత మాట్లాడుతూ తమ కళాశాలలో నాటిన ప్రతిమొక్కను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు కలిసి సంరక్షిస్తామని ప్రజల్లో మొక్కలు సంరక్షణ మరియు ప్లాస్టిక్ రహిత బనగానపల్లెపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డా.బాబునాథ్, డా.సూర్యనారాయణరెడ్డి, డా.సుధాకర్‌రెడ్డి, డా.మహమ్మద్ గౌస్, డా.బడేసాహేబ్, డా.వసుంధరమ్మ, కౌసల్యదేవి, నీతమ్మ, డా.రామకృష్ణ, ఉమామహేశ్వర్ రెడ్డి, డా.నాగరాజరెడ్డి, శ్రీరామన్న, వరలక్ష్మీ, రుషేశ్వరుడు, రవికుమార్, చంద్రకళ, ఆంజనేయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిపై.. అత్యాచారం..!

**: ఆటో డ్రైవర్ పై ఫోక్సో కేసు నమోదు.**

**ఆదోని రూరల్ జూలై 5 ప్రభాతవార్త :**
విద్యను అభ్యసిస్తున్న మైనర్ విద్యార్థినీయులను ఆటో డ్రైవర్ ట్రాప్ చేసి మాయ మాటలు చెప్పి ఆ అమ్మాయిని రాత్రి అయింది కదా మా అక్క వాళ్ళ ఇంట్లో వదులుతానని చెప్పి అమ్మాయిని బయటికి తీసుకెళ్లి అత్యాచారం చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. అత్యాచారం చేసిన అనంతరం ఆ మైనర్ బాలికను ఒక ప్రైవేట్ హాస్టల్లో వదిలెందుకు వెళ్లగా ఆ ప్రైవేట్ హాస్టల్లో పోలీసులు చెబితే మేము అమ్మాయిని హాస్టల్ లో చేర్చుకుంటామని చెప్పడంతో పోలీస్ స్టేషన్కు వెళ్లగా అసలు నిజం బయటకొచ్చింది. పోలీసులు ఎవరు ఏంటి అని లోతుగా విచారించడంతో ఆటో డ్రైవర్ నిజాలను వీళ్ళు వెళ్లగక్కాడు దీంతో పోలీసులు ఆటో డ్రైవర్ పై పోక్స్వ చట్టం కింద కేసు నమోదు చేసి తాలూకా పోలీసుల దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం

# గతంలో జరిగిన అక్రమాలకు మాకు సంబంధం లేదు

**: మాజీ చైర్మన్ బాలరాజు**



**కర్నూల్ హాస్పిటల్ జూలై 5 ప్రభాతవార్త**
కర్నూలు అర్బన్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో జరిగిన అక్రమాలకు గత పాలక మండలికి సంబంధం లేదని మాజీ చైర్మన్ బాలరాజు స్పష్టం చేశారు శనివారం కర్నూల్ కలెక్టరేట్ ఆవరణలో ఉన్న మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ గతకొన్ని రోజులుగా అర్బన్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లో అక్రమాలు జరిగాయని వీటికి పాలక మండలికి సంబంధం ఉన్నట్లు వార్తలు వచ్చాయని అవి అవాస్తవమని తెలిపారు. ఈ అక్రమాలపై విచారణ చేయాలని కోరినదే పాలక మండలి సభ్యులని బాలరాజు తెలిపారు. ఈ అక్రమాలకు సంబంధించి గతంలో ఐదు మందితో 21 ఎంక్వైరీ చేశారని అవి సరిపోక మరోసారి 51 మందిని ఎంక్వైరీ జరిగిందన్నారు.ఈ ఎంక్వైరీ లో పాలక మండలి అవినీతికి పాల్పడినట్లు ఎక్కడ చెప్పలేదన్నారు.2 కోట్ల 42 లక్షల అవినీతికి అర్బన్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సీఈఓ, క్యాషియర్ పాల్పడినట్లు ఆయన తెలిపారు.దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపారు.గతంలోనే బ్యాంకు సీఈఓ 18 లక్షల రూపాయలు జమ చేశారన్నారు.తన పై వస్తున్న ఆరోపనలు అవాస్తవమని బాలరాజు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మగ్బుల్, నాగరాజు, జావీద్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

**- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, జూలై05, ప్రభాతవార్త;**
ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బూదూరు గ్రామంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు హయాంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తనదృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.టీడీపీ నాయుకకలు చావిడి వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, మాలపల్లి లక్ష్మన్న, మోష, అబ్రహం, దాసు, శాంతిరాజు, ఈరన్న, లక్ష్మికాంత్, రాముడు, మంగలి లక్ష్మి, కాంతా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల తనిఖీ..!

**- వైద్యురాలిపై అగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కోట్ల**



**బేతంచెర్ల, జూలై 5, ప్రభాతవార్తః**
పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీచేసివిధులకు హాజరు కానీ వైద్యురాలు సాగరికపై అగ్రహం వ్యక్తం చేశారు. వైద్యశాలకు చేరుకున్న ఎమ్మెల్యే వివిధ వార్డుల్లో తిరిగి రోగులకు అందుతున్న సేవలను అరాతీశారు. కాన్పులవార్డులో చిన్నారులకు వైద్యం సక్రమంగా అందించాలని వైద్యులకు సూచనలు చేశారు. వైద్యశాల మెడికల్ అఫీసర్ సాగరిక విధులకు హాజరుకాకపోవడం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం కార్మికులు పేద ప్రజలు వచ్చే వైద్యశాలను మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారులకు ఫోన్ ద్వారాసూచించారు. గైర్హాజరయిన వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే కోట్ల సూజాతమ్మ, నాయకులు, ఇతర వైద్యులు ఉన్నారు.